వి లేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక :71 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | ఆదివారం 2 ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool





## భోగాపురం విమానాశ్రయం
## ఉత్తరాంధ్ర అభివృద్ధికి
# కొత్త రన్‌వే..

- ఈ గడ్డపై అడుగుపెట్టడం ఎంతో గర్వకారణం.. ఉత్తరాంధ్ర పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ
- రూ.18 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అల్లూరి సీతారామరాజు పేరు ఖరారు
- గిరిజన మహిళల థింసా నృత్యం ప్రపంచ రికార్డు సాధించిందన్న ప్రధాని
- చంద్రబాబు దార్శనికతను మనస్ఫూర్తిగా అభినందించిన మోదీ

2లో




## ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ కొత్త అధ్యాయం

- మోదీని విమర్శిస్తుంటే బాధపడ్డా: డిప్యూటీ సీఎం పవన్
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ కీలకమన్న పవన్
- దేశాన్ని మోదీ ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ప్రశంస
- చంద్రబాబు మార్గనిర్దేశంలో ఏపీ అగ్రగామి రాష్ట్రంగా మారుతుందని ధీమా



## ప్రమాదకరంగా
# గోదావరి

- అంతకంతకూ పెరుగుతున్న ప్రవాహం
- రాజమహేంద్రవరం వద్ద క్రమంగా పెరుగుతున్న గోదావరి ఉద్ధృతి
- 175 గేట్లు ఎత్తి వచ్చిన వరద నీటిని వచ్చినట్లుగా వదులుతున్న అధికారులు
- వరద ఉద్ధృతితో పలు మండలాలకు నిలిచిపోయిన రాకపోకలు



అమరావతి

రాజమహేంద్రవరం వద్ద గోదావరి ఉద్ధృతి క్రమంగా పెరుగుతోంది. ఎగువన రాష్ట్రాలతో పాటు, తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి వరద పోటెత్తుతోంది. ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ధవళేశ్వరం వద్ద నీటిమట్టం 13 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ప్రస్తుతం 11.46 లక్షల క్యూసెక్కులకు పైగా నీరు దిగువకు ప్రవహిస్తుండగా అంతకంతకూ పెరుగుతోంది. భద్రాచలం నుంచి భారీగా వరద వివరాలు 2లో..




## వెన్నుపోటు కూటమి
## అసత్య ప్రచారాలను భూస్థాపితం చేయాలి

- 'నాయీ బ్రాహ్మణులను రాజకీయంగా ప్రోత్సహించింది జగనే
- వెన్నుపోటు కూటమి అసత్య ప్రచారాలను భూస్థాపితం చేయాలి
- వైఎస్సార్‌సీపీ కమిటీల్లో 10 వేల మంది నాయీ బ్రాహ్మణులకు స్థానం
- పార్టీ నిర్మాణంలో బీసీలకు 60 శాతానికి పైగా ప్రాతినిధ్యం
- జగన్ హయాంలో 15--20 ఏళ్ల అభివృద్ధి, సంక్షేమం అందింది.

అమరావతి

తాడేపల్లి: వెన్నుపోటు కూటమి అసత్య ప్రచారాలను భూస్థాపితం చేయాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం, ఆగస్టు 1వ తేదీ తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో నాయీ బ్రాహ్మణులతో సమావేశం నిర్వహించారు వివరాలు 2లో..

## క్షమించడం కాదు.. విద్యార్థులకు మోదీ క్షమాపణలు చెప్పాలి



- బాధిత కుటుంబాలను పరామర్శించని ప్రధాని
- విద్యార్థులను “క్షమించడం” గురించి మాట్లాడే సాహసం చేస్తున్నారని వ్యాఖ్య
- తమిళనాడు పర్యటనలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు
- లీక్ అయిన ప్రశ్నపత్రాలు. రద్దయిన పరీక్షలు. సంవత్సరాల తరబడి చేసిన కృషి రాత్రికి రాత్రే నాశనమైంది



## మధ్యవర్తిత్వం భారత నాగరికతలోనే ఉంది

- వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం భారత సంస్కృతిలో భాగమన్న సీజేఐ సూర్యకాంత్
- జైపూర్‌లో జరిగిన కామన్వెల్త్ మధ్యవర్తిత్వ సదస్సులో కీలక ప్రసంగం
- వేదాలు, రామాయణ, మహాభారతాల్లోనే మధ్యవర్తిత్వ సూత్రాలున్నాయని వెల్లడి



## నీట్ యూజీ 2026: ఆగస్టు 4 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం

- నీట్ యూజీ 2026 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రకటించిన ఎన్టీఏ
- ఆగస్టు 4 నుంచి ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్ ప్రారంభం
- సెప్టెంబర్ 8 నుంచి అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల తరగతులు
- సెలవుల్లోనూ పనిచేయాలని మెడికల్ కాలేజీలకు ఆదేశాలు

# ప్రమాదకరంగా గోదావరి

-మొదటిపేజీ తరువాయి

నీరు వస్తుండగా ధవళేశ్వరం వద్ద 15 లక్షల క్యూసెక్కులకు చేరనుందని, రెండో ప్రమాద హెచ్చరిక సైతం జారీ చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ధవళేశ్వరం బ్యారేజీ 175 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తున్నారు. సముద్రంలోకి సుమారు 11.46 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేస్తున్నారు. కోనసీమ జిల్లాలో పలు లంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాజ్‌వే కొట్టుకుపోవడంతో లంక గ్రామాల వాసులు బోట్లు ఎక్కి ప్రయాణం సాగిస్తున్నారు. తూర్పుగోదావరి, కోనసీమ, పోలవరం జిల్లాల్లో అధికార యంత్రాంగం సహాయక చర్యలు ముమ్మరం చేసింది. ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తూ, వారికి ఇబ్బంది లేకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ శిబిరాలు సైతం సిద్ధం చేస్తున్నారు.

లంకగ్రామాల ప్రజలు మరపడవల సాయంతో రాకపోకలు: అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 17 మండలాలు, 32 లంకగ్రామాలకు వరదముప్పు ఉన్నట్లు గుర్తించిన అధికారులు ముందస్తుగా సహాయక చర్యలకు సిద్ధమవుతున్నారు. వరద దృష్ట్యా జిల్లాలో సిబ్బంది, అధికారులకు సెలవులను కలెక్టర్ రద్దు చేశారు. బ్యారేజ్ నుంచి దిగువన ఉన్న గౌతమి, వృద్ధ గౌతమి, వశిష్ఠ, వైనతేయ నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. బ్యారేజ్‌కు దిగువున ఉన్న లంకగ్రామాల ప్రజలు మరపడవల సాయంతో రాకపోకలు సాగిస్తున్నారు.

లంక గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ పర్యటించి అధికారులకు వరద హెచ్చరికలపై దిశానిర్దేశం చేశారు. పి.గన్నవరం మండలం బూరుగులంక రేవులో వరద రేవు పరిస్థితిని అధికారులు అంచనా వేశారు. విద్యార్థులు, గర్భిణీలు, వృద్ధులు ఎవరూ ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోనసీమలో వివిధ నదీపాయల్లో తాత్కాలిక బాటలు తెగిపోయాయి. ఏలూరు జిల్లా వేలేరుపాడు మండల పరిధిలో వరద ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.



భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ: తెలంగాణలోని భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపు దాల్చింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో ప్రవాహం పోటెత్తుంది. గోదావరి నీటిమట్టం 54.8 అడుగుల చేరింది. దీంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరిలో 14.26 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉంది. పోటెత్తుతున్న వరదతో స్నానఘట్టాలు, కళ్యాణకట్ట, విద్యుత్ స్తంభాలు మునిగిపోయాయి.

వరద ఉధృతితో పలు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చర్లలోని తూరుబాక వద్ద రోడ్డు పైకి నీరు చేరింది. వరద నీటితో చింతూరు, కూనవరం, వీఆర్ పురం మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. శుక్రవారం ఉదయం 10 గంటలకు 43 అడుగుల వద్దకు చేరుకోగా అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మధ్యాహ్నం మూడున్నర గంటలకు 48 అడుగులకు చేరుకోవడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుతం 55 అడుగులకు నీటిమట్టం చేరింది. దీంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువ నుంచి వస్తున్న వరదనీటితో రాజమహేంద్రవరం వద్ద ప్రవాహం పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం 11.75 అడుగులకు చేరింది. ధవళేశ్వరం బ్యారేజీ 175 గేట్లు ఎత్తి సముద్రంలోకి 10 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేశారు.

గోదావరి నీటిమట్టం పెరుగుతున్నందు వల్ల ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అధికారులు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశారు.

కోనసీమ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ - 08856 - 293104

అమలాపురం కంట్రోల్ రూమ్ - 08856 - 233208

రామచంద్రపురం కంట్రోల్ రూమ్ - 08857 - 245166

కొత్తపేట కంట్రోల్ రూమ్ - 85002 - 38258, 08855 - 244299

# మండలి కోసం వడపోతలు షురూ



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి లో గవర్నర్ కోటాకు చెందిన రెండు సభ్యుల పదవీకాలం ముగియడంతో కొత్త నియామకాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇప్పటివరకు ఈ స్థానాల్లో కొనసాగిన పందుల రవీంద్ర , జకియా ఖానం పదవీకాలం ముగియడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ( ఈ రెండు స్థానాలను భర్తీ చేసే అవకాశం ఉండటంతో పలువురు నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలోనే తీవ్ర పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులు, పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు, పార్టీ కోసం త్యాగం చేసిన వారు, సామాజిక సమీకరణాల్లో కీలక పాత్ర పోషించే నేతలు తమ పేర్లను పరిశీలించాలని అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు సమాచారం. సామాజిక వర్గాల సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మిత్రపక్షాలకు ఈ స్థానాలను కేటాయించకుండా రెండింటినీ టీడీపీనే భర్తీ చేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్లు రాజకీయ చర్చ సాగుతోంది. దీంతో పార్టీ అంతర్గతంగా పోటీ మరింత పెరిగింది. ఎవరికీ అవకాశం దక్కుతుందన్న అంశంపై నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది.ప్రస్తుతం అసెంబ్లీలో టీడీపీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. దీంతో ప్రభుత్వానికి అవసరమైన బిల్లులు సులభంగా ఆమోదం పొందుతున్నాయి. అయితే శాసన మండలిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వానికి ప్రతి అంశంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. కొన్ని కీలక బిల్లులపై మండలిలో తీవ్ర చర్చలు జరగడంతో పాటు ప్రభుత్వానికి ఆశించిన ఫలితాలు రాకపోయిన సందర్భాలు కూడా ఉన్నాయిఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని కీలక బిల్లులు శాసన మండలిలో ఆశించిన విధంగా ఆమోదం పొందలేదు. పార్టీ నేత తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే ప్రతిపాదనతో తీసుకొచ్చిన బిల్లు మండలిలో నిలిచిపోయింది. అలాగే పీపీపీ విధానంలో కొన్ని మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశం కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ పరిణామాలు మండలిలో ప్రభుత్వ వాదనను మరింత బలంగా వినిపించే నాయకుల అవసరాన్ని టీడీపీ ముందుకు తెచ్చాయి. అందుకే సభలో దూకుడుగా వాదించే, ప్రతిపక్ష విమర్శలకు సమర్థంగా సమాధానం చెప్పగల నాయకులను ముందుకు తీసుకురావాలనే ఆలోచనకు పార్టీ ప్రాధాన్యం ఇస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఈ వ్యూహంలో భాగంగానే శ్రీకాకుళం (కు చెందిన కావలి గ్రీష్మకు అవకాశం కల్పించారు. ఆమె పార్టీ తరఫున చురుకుగా వ్యవహరిస్తున్నప్పటికీ, మండలిలో మరింత దూకుడుగా వాదించే నాయకులు అవసరమనే అభిప్రాయం కొందరిలో వ్యక్తమవుతోంది. అందుకే ఈసారి బలమైన వాక్చాతుర్యం కలిగిన, ప్రతిపక్షంపై సమర్థంగా ఎదురుదాడి చేయగల నేతలను ఎంపిక చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇదే సమయంలో సామాజిక సమీకరణాలు, పార్టీకి చేసిన సేవలు, భవిష్యత్ రాజకీయ అవసరాలు వంటి అంశాలను కూడా టీడీపీ నాయకత్వం పరిగణనలోకి తీసుకుంటుందని తెలుస్తోంది. పార్టీకి విధేయతతో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలనే అభిప్రాయం కూడా ఉంది. మొత్తంగా ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ కేవలం నామినేషన్ ప్రక్రియ మాత్రమే కాకుండా, రాబోయే రాజకీయ వ్యూహాలకు కూడా కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. అందుకే తుది ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.శాసన మండలిలో ఖాళీ అయిన.. రెండు స్థానాలను భర్తీ చేసే విషయంపై టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు మౌనంగా ఉన్నారు. ఈ రెండు సీట్లు కూడా గవర్నర్ కోటాలో భర్తీ చేసేవే కావడం గమనార్హం. ప్రస్తుతం కూటమి సర్కారుకు గవర్నర్ అనుకూలంగానే ఉన్న నేపథ్యంలో ప్రబుత్వం తీసుకునే నిర్ణయానికి పెద్దగా ఎలాంటి ఇబ్బందులు ఉండే అవకాశం లేదు. దీంతో ఎవరిని ఎంపిక చేసినా ఇట్టే వారు మండలిలో కూర్చుంటారు. దీంతో నాయకులు మరిన్ని ఆశలు పెట్టుకున్నారు. గతంలో తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎంపిక వివాదం అయింది. సుప్రీంకోర్టు వరకు సాగింది. అయితే.. ఇలాంటి వివాదాలు ఏపీలో కనిపించడం లేదు. దీంతో బాబు నిర్ణయమే ఫైనల్ అన్నట్టుగా ఉంది. ఇది నాయకుల్లో మరిన్ని ఆశలు రేకెత్తిస్తోంది. అయితే.. తాజాగా సీనియర్ నాయకులతో సచివాలయంలో చంద్రబాబు భేటీ అయినా.. ఈ విషయంపై ఆయన ఎక్కడా స్పందించలేదు. ఇది మరింతగా నాయకుల్లో టెన్షన్ పెంచుతోంది. ఇటీవల రాజ్యసభ ఎన్నిక ల సమయంలోనూ టీడీపీ కోటాలో ఎంపిక చేసేవారి పేర్లను ఇంతే గోప్యంగా ఉంచారు. ఫలితంగా ఆశలు పెట్టుకున్నవారు.. చివరి వరకు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూశారు. ఎంపిక ప్రక్రియ అయిపోయిన తర్వాత..ఆశలు పెట్టుకున్న అందరూ నిరుత్సాహానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూడా బాబు బాంబు పేలుస్తారా? అనేది చర్చకు దారితీసింది. అలా వద్దని.. సడెన్‌గా పేర్లను వెల్లడిస్తే.. కేడర్‌లో చులకన అవుతున్నామని ఆశావహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు తీసుకునే నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని, అయితే.. ఆ నిర్ణయమేదో సాధ్యమైనంత త్వరగా ప్రకటిస్తే.. కేడర్‌ను సంతృప్తి పరిచేందుకు.. తమ ఫ్యామిలీలను సంతృప్త పరిచేందుకు కూడా అవకాశం ఉంటుందని అంటున్నారు. మొత్తంగా ఈ విషయంపై టీడీపీలో చర్చ సాగుతోంది. కొందరు నాయకులు వస్తుందో రాదో అన్న బెంగతో తరచుగా ఫోన్లు కూడా చేస్తున్నారు. మరి చంద్రబాబు ఎ వరిని కరుణిస్తారో చూడాలి. ఏదేమైనా సడెన్‌గా కాకుండా ముందుగానే ప్రకటించాలని నాయకులు కోరుతున్నారు.

## వీర మహిళలకు పెద్ద పీట....

కాకినాడ

జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. పార్టీ పదవుల్లోనూ, ఇకపై ప్రభుత్వ నియామకాల్లోనూ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత కొన్ని రోజులుగా పార్టీ పదవులపై కసరత్తుచేస్తున్న పవన్ కల్యాణ్ జనసేనలో మహిళలకు ప్రాధాన్యత తక్కువగా ఉందని గుర్తించారు. అలాగని జనసేనలో మహిళానేతలకు కొదవలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక మహిళకు మాత్రమే అవకాశం ఇచ్చారు. నామినేటెడ్ పదవుల్లో కొందరికి కట్టబెట్టినా వారు పెద్దగా హైలెట్ కాలేదు. అందుకే ఈసారి పార్టీ పదవుల్లో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కల్యాణ్ నిర్ణయించినట్లు తెలిసింది. నేతలు ఏదో ఒక వివాదంలో చిక్కుకోవడం పవన్ కల్యాణ్ కు ఇబ్బందిగా మారింది. అదే మహిళలయితే పార్టీ కోసం, తన మాటకు కట్టుబడి నియోజకవర్గంలో పనిచేస్తారని భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినా, ముందుగా పార్టీ పదవుల్లో వారికే అగ్రతాంబూలం ఇవ్వాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. నియోజకవర్గాల ఇన్ ఛార్జుల విషయంలో జరుపుతున్న కసరత్తులో మహిళ పేర్లను ఎక్కువగా పవన్ పరిశీలిస్తున్నారని అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి మహిళ రిజర్వేషన్లు కూడా అమలు కానుండటంతో పాటు మహిళలయితే వివాదాలకు దూరంగా ఉంటారని పవన్ కల్యాణ్ విశ్వసిస్తున్నారు. జనసేనలో వీర మహిళలకు ప్రత్యేక స్థానం ఉంది. దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ వీర మహిళలున్నారు. వారిలో బలమైన సామాజికవర్గం, ఆర్థిక పరిస్థితులను చూసిన తర్వాత పార్టీ పదవులకు ఎంపిక చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. జిల్లా అధ్యక్షులుగా కూడా ఎక్కువ మంది మహిళలకు అవకాశమిస్తే తమకు రాజకీయంగా మైలేజీ దొరకడమే కాకుండా, ఇబ్బందులు కూడా ఉండవని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. అనేక జిల్లాల్లో పార్టీ జిల్లా అధ్యక్షులు నాయకత్వం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయకపోవడంతో ప్రకాశం, నెల్లూరు జిల్లాల పార్టీ కార్యవర్గాన్ని అప్పట్లో రద్దు చేశారు. ఇప్పుడు దాదాపు అన్ని పదవులు రద్దయ్యాయి. అలాగే పార్టీ అధికార ప్రతినిధులుగా మహిళలకే చోట కల్పించాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి

## వెన్నుపోటు కూటమి అసత్య ప్రచారాలను భూస్థాపితం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

సజ్జల. ఈ కార్యక్రమానికి నాయీ బ్రాహ్మణ విభాగం నేతలతో పాటు ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, లేళ్ల అప్పిరెడ్డి, తదితరులు హాజరయ్యారు. దీనిలో భాగంగా సజ్జల మాట్లాడుతూ.. 'నాయీ బ్రాహ్మణులను రాజకీయంగా ప్రోత్సహించింది జగనే. వెన్నుపోటు కూటమి అసత్య ప్రచారాలను భూస్థాపితం చేయాలి. వైఎస్సార్‌సీపీ కమిటీల్లో 10 వేల మంది నాయీ బ్రాహ్మణులకు స్థానం. పార్టీ నిర్మాణంలో బీసీలకు 60 శాతానికి పైగా ప్రాతినిధ్యం.జగన్ హయాంలో 15--20 ఏళ్ల అభివృద్ధి, సంక్షేమం అందింది. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.3 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టింది. అక్రమ కేసులతో వైఎస్సార్‌సీపీ నేతలను వేధిస్తున్నారు. డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా కూటమి అబద్ధాలను తిప్పికొట్టాలి. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్తులో మరిన్ని పదవులుంటాయి. 2029లో జగన్‌ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యంగా పని చేయాలి. టీటీడీ బోర్డులో నాయీ బ్రాహ్మణులకు జగనే అవకాశం కల్పించారు. దేవాలయ పాలక మండళ్లలో నాయీ బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం కల్పించిందీ జగనే. దేవాలయాల్లో ఉద్యోగులుగా గుర్తింపు, రూ.20 వేల జీతం ఖరారు చేశాం. ప్రతి షాపుకు 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చాం. కరోనా సమయంలో ఒక్క బటన్‌తో రూ.50 కోట్ల సాయం చేశాం. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్‌తో పాటు కీలక పదవులు ఇచ్చిన ఘనత జగన్‌దే. జగన్ చేసిన మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలి' అని స్పష్టం చేశారు.

## భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే..

పవిత్రమైన ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా సుమారు రూ.18 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు అర్పించారు. నేటి రోజు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో, ముఖ్యంగా స్వర్ణాంధ్ర విజన్‌లో ఒక కీలకమైన రోజని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ నృత్యమైన 'థింసా' ప్రదర్శన తనను మధురానుభూతికి లోనుచేసిందని ప్రధాని తెలిపారు. ఒకేసారి 13 వేల మంది గిరిజన మహిళలు ఈ నృత్యం చేయడం ఒక అద్భుతమని, ఇది ప్రపంచ రికార్డు సృష్టించిందని కొనియాడారు. ఈ నృత్యంలో మన తరతరాల వారసత్వం స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను ప్రధాని మోదీ హృదయపూర్వకంగా అభినందించారు.

భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక కొత్త 'రన్‌వే'గా పనిచేస్తుందని మోదీ ఉద్ఘాటించారు. ఇది ఆంధ్ర యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక 'లాంచ్‌ప్యాడ్' అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో దేశంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒకే కుటుంబం పేర్లు కనిపించేవని, కానీ తమ ప్రభుత్వం మహనీయుల పేర్లను పెడుతోందని స్పష్టం చేశారు. "అయోధ్యలో విమానాశ్రయానికి వాల్మీకి మహర్షి పేరు పెట్టాం. పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరుతో ఎయిర్‌పోర్ట్ ప్రారంభించాం. అదేవిధంగా భోగాపురం విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం" అని ప్రధాని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌ను వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ కొత్త అధ్యాయం..

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి రాష్ట్రంగా మారబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీ 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ దేశాన్ని 'వికసిత్ భారత్' దిశగా వేగంగా నడిపిస్తున్నారని పవన్ కొనియాడారు. ఆయన నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎదుర్కొన్న విమర్శలను పవన్ గుర్తుచేసుకున్నారు. గతంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రధానిని కొందరు విమర్శిస్తున్నప్పుడు తాను చాలా బాధపడ్డానని తెలిపారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, వెనక్కి లాగే ప్రయత్నాలు జరిగినా మోదీ ఎక్కడా భయపడలేదని ప్రశంసించారు. మోదీ లాంటి ప్రధాని దేశానికి లభించడం అందరి అదృష్టమని, తనను దూషించిన వారిని కూడా క్షమించే గొప్ప గుణం ఆయనదని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రకు మణిహారం..



భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారం లాంటిదని, ఈ ప్రాంత దశ, దిశను మార్చే శక్తి దీనికి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో 'అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం' ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఒకప్పుడు ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదంటూ అవహేళన చేసిన వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని, కానీ నేడు ఇక్కడకు ఎయిర్‌బస్ వచ్చిందని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి అడ్డుపడిన శక్తులను ప్రజలు తిరస్కరించారని అన్నారు.

ఈ విమానాశ్రయానికి భూములిచ్చిన రైతులు ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని చంద్రబాబు ప్రశంసించారు. 'రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నేను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చాం. ఆ హామీని నిలబెట్టుకున్నాం" అని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనంగా నిలిచే ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం గర్వకారణమని అన్నారు. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్ ఈ ఎయిర్‌పోర్టును నిర్మించడం, దీనికి తొలి అడుగులు వేసిన అశోక్ గజపతిరాజు, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా ఈ ప్రాంతం వారే కావడం విశేషమని గుర్తుచేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టుల పూర్తిపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, 2028 నాటికి రాజధాని అమరావతి తొలి దశ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని ప్రకటించారు. విశాఖ ఉక్కు సెంటిమెంట్‌ను కాపాడింది, రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధులు ఇచ్చింది ప్రధాని నరేంద్ర మోదీనే అని కొనియాడారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో తెలంగాణ దశ మారినట్లే, భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు.

రానున్న రెండేళ్లలో ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులతో 189 ప్రాజెక్టులు తీసుకొస్తామని, తద్వారా 5.57 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రూ.2784 కోట్లతో 8 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేస్తామని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి సైతం అనుమతులు వచ్చాయని తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మించి, టూరిజం, ఫార్మా రంగాలను అభివృద్ధి చేసి ఉత్తరాంధ్ర స్వరూపాన్ని మారుస్తామన్నారు. త్వరలోనే ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వలసలు వచ్చే రోజులు వస్తాయని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

# లెన్స్‌కార్ట్ అంశంపై అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం



**ధర్మవరం,ఆగస్టు 1 (పెన్ సత్తా)**పట్టణంలో లెన్స్‌కార్ట్ షోరూమ్ ఏర్పాటుకు సంబంధించిన అంశంపై అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు,కార్మిక, విద్యార్థి,ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానిక ఆప్టికల్ వ్యాపారులు, ఉద్యోగులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్థానిక చిన్న వ్యాపారుల భవిష్యత్,ఉద్యోగుల ఉపాధి,కార్పొరేట్ సంస్థల ప్రభావం, ప్రభుత్వ శాఖల స్పందన,చట్టబద్ధ అనుమతుల అంశాలపై విస్తృతంగా చర్చించారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, ధర్మవరంలో దశాబ్దాలుగా స్థానిక ఆప్టికల్ వ్యాపారాలపై ఆధారపడి సుమారు 200 కుటుంబాలు ప్రత్యక్షంగా,పరోక్షంగా వందలాది మంది జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు.ఈ కుటుంబాలు గత తొమ్మిది నెలలుగా తమ ఉపాధి, భవిష్యత్తు,చిన్న వ్యాపారాల పరిరక్షణ కోసం ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు, సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించి తమ సమస్యలను వివరించినప్పటికీ, ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడం పట్ల సమావేశంలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక వ్యాపారులు మాత్రమే కాకుండా పట్టణంలోని వివిధ వ్యాపార వర్గాలు,కార్మికులు, ఉద్యోగులు,ప్రజా సంఘాలు కూడా ఈ సమస్యకు మద్దతుగా నిలిచి తమ అభిప్రాయాలను తెలియజేసినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధుల నుంచి స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం పట్ల ప్రజల్లో నిరాశ, ఆందోళన వ్యక్తమవుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు.ప్రజల జీవనోపాధికి సంబంధించిన అంశాల్లో మరింత సున్నితంగా, బాధ్యతాయుతంగా స్పందించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

అదేవిధంగా

సంబంధిత భవనం మరియు వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన భవన నిర్మాణ అనుమతులు, కమర్షియల్ వినియోగ అనుమతులు,ట్రేడ్ లైసెన్స్,ఆక్యుపెన్సీ సర్టిఫికేట్,ఫైర్ సేఫ్టీ అనుమతులు,ఇతర చట్టబద్ధ అనుమతులపై సంబంధిత శాఖలు పూర్తి పారదర్శకతతో విచారణ నిర్వహించి ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఈ అంశంపై ఇప్పటికే స్థానిక వ్యాపారులు మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ,టౌన్ ప్లానింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ సహా పలువురు అధికారులకు అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించకపోవడం ప్రజల్లో పలు సందేహాలకు తావిస్తోందని సమావేశంలో అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల విషయంలో అధికారులు ఆలస్యం చేయకుండా చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు.

అలాగే,ధర్మవరం ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి స్థానిక ప్రజలు,చిన్న వ్యాపారులు, ఉద్యోగుల జీవనోపాధిని కాపాడే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని తెలిపారు.

ప్రభుత్వం,సంబంధిత అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోని పక్షంలో,కాంగ్రెస్, సీపీఐ,సీపీఎం, బీఎస్పీ,ఆర్ఎస్పీ, సీపీఐ(ఎంఎల్), సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్‌బీ, ఎంఆర్పీఎస్తో పాటు అన్ని ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, స్థానిక వ్యాపార సంఘాలు ఐక్యంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి,స్థానిక చిన్న వ్యాపారులు, ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించామని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి యర్రంశెట్టి రమణ, సీపీఐ(ఎంఎల్) నాయకులు పోలా లక్ష్మీనారాయణ, సీఐటీయూ నాయకులు జేవీ రమణ,బీఎస్పీ నాయకులు వినయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య, ఎంఆర్పీఎస్ అధ్యక్షులు వెంకటేష్తో పాటు స్థానిక ఆప్టికల్ వ్యాపారులు, ఉద్యోగులు, పలువురు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధర్మవరం 37వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

పెన్షన్లు అందజేసిన వార్డు సెక్రటరీ నలపరెడ్డి,టీడీపీ ఇంచార్జ్ చారుగుండ్ల ఓం ప్రకాష్

లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామని వెల్లడి

వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ



**ధర్మవరం,ఆగస్టు 1 (పెన్ సత్తా)** కొత్త నెల సందర్భంగా నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం 37వ వార్డు సెక్రటరీ నలపరెడ్డి,టీడీపీ ఇంచార్జ్ చారుగుండ్ల ఓం ప్రకాష్ లబ్ధిదారులకు పెన్షన్‌ను అందజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి పారదర్శకంగా చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర పెన్షన్ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.


## సజావుగా జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం -మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య



**ధర్మవరం,ఆగస్టు 1 (పెన్ సత్తా)** పట్టణములోని 40వార్డులలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణములోని పలుచోట్ల తాను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని, పెన్షన్ దారులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేసినారని తెలిపారు. మొత్తం పట్టణంలో 17,682 మందికి ఆగస్టు 1వ తేదీన 16,857 మందికి పెన్షన్ పంపిణీ చేయగా 96 శాతము నమోదు కావడం జరిగిందన్నారు. సర్వర్ పూర్తిగా అనుకూలించడం వలన త్వరితగతిన పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆగస్టు మూడవ తేదీ లోపల మిగిలిన పెన్షన్ దారులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

# ధర్మవరం మండలం గొట్లూరులో టీడీపీ డోర్ టు డోర్ ప్రచారం

- పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఇంటింటా ప్రచారం నిర్వహించిన టీడీపీ నేతలు
- కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన నాయకులు
- అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన టీడీపీ
- గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడాను గమనించాలని మహేష్ చౌదరి పిలుపు
- ఎన్నికల హామీలను సీఎం చంద్రబాబు దశలవారీగా అమలు చేస్తున్నారని వ్యాఖ్య
- ప్రతి పంచాయతీకి నిధులు విడుదల చేస్తూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న టీడీపీ
- గొట్లూరులో పెద్ద ఎత్తున డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



**ధర్మవరం,ఆగస్టు 1 (పెన్ సత్తా)** ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు శనివారం ధర్మవరం మండలం క్లస్టర్--6 పరిధిలోని గొట్లూరు గ్రామంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని టీడీపీ సీనియర్ నాయకుడు గొట్లూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జి మహేష్ చౌదరి మాట్లాడుతూ, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు స్పష్టంగా గమనించాలని కోరారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నారని తెలిపారు.

గొట్లూరు గ్రామంలో రాజకీయ భేదాభిప్రాయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ పాలన నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రతి పంచాయతీకి సకాలంలో నిధులు విడుదల చేస్తూ గ్రామాలను స్మార్ట్ గ్రామాలుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపడుతోందని చెప్పారు.గ్రామాలు, కాలనీల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో పనిచేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మేకల రామాంజనేయులు, విజయ్ సారధి, ఏలుకుంట్ల రమణ, మల్లేనిపల్లి చంద్ర, రాంపురం శ్రీనివాసులు,పార్థరెడ్డి, భాస్కర్ చౌదరి, విజయ్ చౌదరి,అమర సుధాకర్,రమేష్ నాయుడు,అదేప్ప, బడన్నపల్లి రామాంజనేయులు, విశ్వనాథ్, గడ్డం సంజీవరాయుడు, అమర రవి తదితరులు పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు హాజరయ్యారు.

## పేదల సేవలో -ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

- టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్



**సింగరాయకొండ, ఆగస్టు 1, (పెన్ సత్తా):**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశల మేరకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి రాష్ట్ర మారీ టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ ఆదేశాలతో సింగరాయకొండ లో మదీనా స్ట్రీట్ యందు పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఎలా పని చేస్తుంది? సంక్షేమం అభివృద్ధి పనితీరు ఎలా ఉంది అని ప్రజలని అడగడం జరిగింది మరియు వారికి ప్రభుత్వం చేసిన అన్ని కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.కూటమి ప్రభుత్వం ప్రతి నెల ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే "పేదల సేవలో –ఎన్టీఆర్ భరోసా పింఛన్ల" పంపిణీ కార్యక్రమం లో పాల్గొని పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్వర్ణ వార్డు కార్యదర్శి ఉమామహేశ్వరి పాల్గొని పింఛన్ పంపిణీ చేశారు.

# 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ

కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన సింగల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్



**అమరాపురం, ఆగస్టు 1, (పెన్ సత్తా):**అమరాపురం మండలంలోని వలస పంచాయతీ పరిధిలోని విరుపసముద్రం గ్రామంలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమరాపురం మండల సింగల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని అన్నారు. అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందులో భాగంగా మండల డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి బంగారుపాళ్యం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో పాల్గొన్నారు.

# బేవినాహళ్లి గ్రామ పంచాయతీలో పశు పెంపక రైతులకు అవగాహన కార్యక్రమం

హాజరైన డాక్టర్ షేక్ అబ్దుల్ రహీం



**హిందూపురం, ఆగస్టు 1,(పెన్ సత్తా):**మండలం పరిధిలోని బేవినాహళ్లి గ్రామ పంచాయతీలో శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీఓ నాగేపల్లి నారాయణ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి దీపక్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పశు వైద్య సహాయకులు డాక్టర్ షేక్ అబ్దుల్ రహీం రైతులకు అలినో సేవల వినియోగం, వాటి ప్రయోజనాలు, పశుసంవర్థక శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరంపై వివరించారు. అలాగే ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మరియు పశుసంవర్ధక ముద్దచర్మ వ్యాధి నిరోధక టీకాల సేవలు, పశుగ్రాసం, చాఫకటర్ల మొదలగు సమాచారాన్ని సులభంగా పొందే విధానం, నమోదు చేసే ప్రక్రియ మరియు రైతులు ఈ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోగా, అధికారులు రైతులు ప్రభుత్వ పథకాలు మరియు సేవలను సద్వినియోగం చేసుకుని పశుసంపద అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత --గొల్లపల్లి అమూల్య



పొదలాడ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికార ప్రతినిధి, రాజోలు ఇన్‌చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుని పని చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మన ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే చేర్చే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ, ప్రతి నెలా సమయానికి ఇంటి వద్దకే పెన్షన్ అందజేస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మరియు స్థానిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు పాటి సత్యనారాయణ, కాండ్రేగుల రామకృష్ణ, మాజీ గ్రామశాఖ పోతురాజు రాధాకృష్ణ, క్లస్టర్ 9 కడలి నారాయణమూర్తి, గ్రామ ప్రధాన కార్యదర్శి శివకోటి వరప్రసాద్, కాండ్రేగుల స్వామి, మల్లాడి శ్రీను తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాగులగూడెం గ్రామ ప్రధాన రోడ్డు సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**సీపీఐ(ఎం) మండల కన్వీనర్ జి. సూర్యకిరణ్**



మండలం నాగులగూడెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ(ఎం) మండల కన్వీనర్ జి. సూర్యకిరణ్ తెలిపారు.
ఈ కార్యక్రమానికి మండల కమిటీ సభ్యులు నిట్ట నాగరాజు అధ్యక్షత వహించారు. అనంతరం జి. సూర్యకిరణ్ మాట్లాడుతూ, జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారి నుండి నాగులగూడెం గ్రామానికి వెళ్లే రహదారిని తక్షణమే నిర్మించి ప్రజల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామ స్మశాన వాటికకు సరైన రహదారి లేక అంత్యక్రియల సమయంలో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్మశాన వాటికకు వెంటనే రహదారి నిర్మించాలని, గ్రామంలో తాగునీటి కోసం ఏర్పాటు చేసిన హ్యాండ్‌పంపుకు షెడ్ నిర్మించి ప్రజలకు నీడ సౌకర్యం కల్పించాలని, గ్రామంలో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ గ్రామ సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని, నాగులగూడెం గ్రామ ప్రజల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి, రోడ్డు, స్మశాన వాటిక రహదారి, తాగునీటి సౌకర్యం తదితర సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు ఎం. బాలరాజు, నాగులగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పిన్ని ప్రశాంత్ (లేటు) పుట్టినరోజు సందర్భంగా కోయ బిడ్డలకు భోజనాలు వితరణ..






తల్లాడ , ఆగస్టు 1 మండల పరిధిలో నరసింహారావు పేట గ్రామంలో పిన్ని శ్రీనివాస్ రవి కుమారి గార్ల కుమారుడు స్వర్గీయ ప్రశాంత్ 28వ పుట్టినరోజు వేడుకలు వారి స్వగృహము నందు ఘనంగా నిర్వహించారు . తదనంతరం కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి కుమారుని జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.. అనంతరం స్వర్గీయ పిన్ని ప్రశాంత్(పండు) పుట్టినరోజు సందర్భంగా ఏన్కూర్ మండలం,కొత్త మేడే పల్లి,, గ్రామ అదిమా జాతి 60 కుటుంబాల గిరిజనులకు రుచికరమైన భోజనం, పలు రకాల పిండి వంటలు,స్వయంగా వండుకుని వాహనంపై సుమారు 12 కిలోమీటర్లు అడవిలోకి తీసుకువెళ్లి వృద్ధ దివ్యాశీగ, చిన్నపిల్లలకు,గర్భిణీ బాలింతలకు,స్వయంగా వడ్డించడం జరిగింది.. తదనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ. మా కుమారుడు స్వర్గీయ పిన్ని ప్రశాంత్ (పండు) 28 వ పుట్టినరోజు సందర్భంగా వారి జ్ఞాపకాలను స్మరించుకుంటూ కోయబిడ్డలకు భోజనాల విస్తరణ చేయటం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలియపరిచారు.
ఈ కార్యక్రమంలో పిన్ని శ్రీనివాస్ రవికుమార్ ల అల్లుడు నగేష్, కూతురు సాయి లత, ప్రశాన్వి,గోవిందు పద్మా వతి మాజీ (యమ్ పి టి సి) చణక్కయాల సత్యం, యాలాద్రి, వెంకట్, సుంకర కృష్ణ రావు, సుధా నర్సింహ రావు, ఇండ్ల నర్సింహ రావు, జేయ లక్ష్మి, పిన్ని ప్రవీణ్, నాగ రాజు, జెస్వంత్, చిశీతల నరేష్, గోపి, గణేష్, రవి కుమారి, శ్రీనివాస్,కోయ గిరిజన గ్రామస్తులు, యన్ జీ ఓ శ్రీనివాస్,కావేటి రాధా కృష్ణ మూర్తి,జీ,రోహిత్, మశీకేనా కృష్ణ, జెర్రి పోతుల సుశీదరం అభి నవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో తేదీనే ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

**సీఎం చంద్రబాబు సుపరిపాలనకు ఇదే నిదర్శనం**
**ప్రజల మోముల్లో చిరునవ్వే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**కూటమిపార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**





పేదలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన కొత్త ఒరవడిని సృష్టిస్తోందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు.
రామచంద్రపురం పట్టణంలోని 15, 16 వార్డుల్లో కూటమి పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించి, వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీనే ఉదయం నుంచే లబ్ధిదారుల గడప వద్దకు వెళ్లి పెన్షన్లు అందించడం దేశానికే ఆదర్శంగా నిలిచే సంక్షేమ కార్యక్రమమని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సంక్షేమాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద కుమారుడిలా ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, సమర్థవంతమైన సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లో కొత్త నమ్మకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమిష్టి కృషి, మార్గదర్శకత్వంతో రామచంద్రపురం నియోజకవర్గంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. ప్రజల చిరునవ్వే మా ప్రభుత్వానికి నిజమైన గుర్తింపు. ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని వాసంశెట్టి సత్యం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవల్లి శివ, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, క్లస్టర్--2 ఇన్‌చార్జి కంచుమర్తి బాబురావు, కడియాల రాఘవన్, దిగుమర్తి వీరబాబు, చప్పిడి సతీష్, పెమ్మానబోయిన మణికంఠ, పసుపులేటి సత్తిబాబు, బన్ను, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## చేగొండపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేసిన**
**ఏపీ స్పోర్ట్స్ అథారిటి డైరెక్టర్**
**కొవ్వాసు జగదీశ్వరి**



ఏలూరు జిల్లా పోలవరం మండలం చేగొండపల్లి పంచాయతీలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. స్వర్ణ గ్రామ సిబ్బందితో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ఆమె స్వయంగా పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందిస్తోందని తెలిపారు. ప్రతి అర్హుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో గ్రామస్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోలవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన బొరగం శ్రీనివాసులు**



పోలవరం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ, సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్ నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, యడ్ల వినోద్, నల్ల రాంబాబు, పార్టీ నాయకులు, మండల ప్రజాపరిషత్ అధికారి ఏవో సిహెచ్ శ్రీనివాస్ బాబు పంచాయతీ సెక్రటరీ లక్ష్మీనారాయణ వెల్ఫేర్ అసిస్టెంట్ వర్మ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.





ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలు వరద ముంపునకు గురికావడంతో శనివారం పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్‌తో కలిసి వేలేరుపాడు ఎమ్మార్వో కార్యాలయంలో పరిస్థితులపై సమీక్ష నిర్వహించి అధికారులను అప్రమత్తం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ ప్రశాంత్ కిషోర్‌తో భేటీ అయి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి సహాయక చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సహాయక శిబిరాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు నిత్యావసర వస్తువులు, తాగునీరు, ఆహార పంపిణీని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అవసరమైన ప్రతి సహాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు మండల టీడీపీ అధ్యక్షుడు అమరవరపు అశోక్, మేచినేని సంజయ్, శివరాం, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## నగరం గ్రామంలో నూతన పెన్షన్ అందజేత కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు జాజెం శ్రీనివాసరాజా



గ్రామం నగరంలో ఇటీవల భర్త మరణించడంతో భార్యకు కొత్త పెన్షన్ ఈరోజు ఎన్టీఆర్ భరోసాలో భాగంగా ఈరోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సభ్యులు జాలెం శ్రీనివాసరాజా, వాక్స్ బోర్డ్ డైరెక్టర్ ముక్కురం హుస్సేన్, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు జాలెం సుబ్బారావు, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు వాన రాశి ప్రసాద్, రామారావు మరియు కూటమి సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రంగంలోకి రోజా



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక కొత్త పరిణామం పార్టీ శ్రేణులకు గందరగోళపరుస్తోంది. ముఖ్యంగా చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ఒక కుదుపు. మాజీ మంత్రి ఆర్కే రోజా మళ్లీ యాక్టివ్ కావడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉన్నట్లు అర్థం అవుతోంది. ఆమె సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ఆమెను పక్కనపెట్టి బీసీ నేతకు అవకాశం ఇస్తారని ఇప్పటివరకు ప్రచారం జరిగింది. ఈ విషయంపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా అదే అభిప్రాయంతో ఉన్నారు. నగిరి నియోజకవర్గంలో రోజా అభ్యర్థిత్వం మార్పు చేయాలని ఆయన కోరుతూ వచ్చారు. ఎందుకంటే రోజా ఉంటే పెద్దిరెడ్డికి ఇబ్బందికరమే. ఒకవేళ వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీనియర్ మంత్రిగా పెద్దిరెడ్డి ఉంటారు. అదే జిల్లాలో రోజా మంత్రిగా ఉంటే తనకు ఇబ్బందికరమని పెద్దిరెడ్డికి తెలుసు. అందుకే మొన్నటి ఎన్నికల్లో రోజా అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు పెద్దిరెడ్డి. కానీ జగన్ చివరి నిమిషంలో ఆమెకు చాన్స్ ఇచ్చారు. ఈసారి ఆమెను తప్పిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. కానీ ఇప్పుడు రోజాను మళ్ళీ తెరపైకి తేవడంతో పెద్దిరెడ్డి తీవ్ర అసంతృప్తికి గురైనట్లు తెలుస్తోంది. ఇటీవల పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో పాటు ఆయన కుమారుడు మిథున్ రెడ్డి బిజెపిలో చేరుతారని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దానికి కారణం లేకపోలేదు. జగన్ స్థాయిలో పెద్దిరెడ్డి ఫ్యామిలీని టార్గెట్ చేసుకుంది కూటమి ప్రభుత్వం. అయితే ఇంతవరకు జగన్మోహన్ రెడ్డిని టచ్ చేయలేదు కానీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు మద్యం కుంభకోణంలో. అయితే ఈ పరిణామాలతో తీవ్ర కలత చెందారు పెద్దిరెడ్డి. మరోవైపు మద్యం కుంభకోణంలో అరెస్టై రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న సమయంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కనీసం జగన్మోహన్ రెడ్డి పరామర్శించిన దాఖలాలు లేవు. అప్పటినుంచి ఏర్పడిన గ్యాప్ అలానే విస్తరించింది. ఇప్పుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై అటవీ భూముల వ్యవహారం, ఆపై రెవెన్యూ రికార్డుల దహనం కేసు వెంటాడుతోంది. ఇన్ని అవమానాలు పడి జగన్మోహన్ రెడ్డి కోసం పార్టీలో ఉండాలా.. ఆపై తన ప్రత్యర్థి రోజాను ప్రోత్సహించడం ఎంత మాత్రం మింగుడు పడడం లేదు పెద్దిరెడ్డికి. అందుకే బిజెపిలోకి వెళ్లిపోవాలన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా పొలిటికల్ గా సైలెంట్ గా ఉన్నారు రోజా. ఆమెకు నగిరి టిక్కెట్ ఇచ్చేందుకు జగన్ వెనుకడుగు వేస్తున్నారు అన్న ప్రచారం నేపథ్యంలోనే ఆమె చెన్నైలో ఉండిపోయారన్న టాక్ నడిచింది.. క్రమేపీ ఆమె వైసీపీకి గుడ్ బై చెబుతారని కూడా ప్రచారం సాగింది. కానీ ఉన్నట్టుండి ఆమెను తిరిగి చిత్తూరు రాజకీయాల్లోకి తేవడం.. మరింత స్వేచ్ఛ ఇవ్వడం హాట్ టాపిక్ అవుతోంది. పెద్దిరెడ్డి పై ప్రోత్సహించేందుకే జగన్ ఆమెను తీసుకొచ్చినట్లు టాక్ నడుస్తోంది. ఒకవేళ బిజెపిలోకి పెద్దిరెడ్డి ఫ్యామిలీ వెళితే రోజా ఇప్పుడు ప్రత్యామ్నాయంగా చిత్తూరు జిల్లాలో నాయకత్వ బాధ్యతలు చూస్తారని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# మండలి కోసం వడపోతలు షురూ

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి లో గవర్నర్ కోటాకు చెందిన రెండు సభ్యుల పదవీకాలం ముగియడంతో కొత్త నియామకాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇప్పటివరకు ఈ స్థానాల్లో కొనసాగిన పందుల రవీంద్ర , జకియా ఖానం పదవీకాలం ముగియడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ( ఈ రెండు స్థానాలను భర్తీ చేసే అవకాశం ఉండటంతో పలువురు నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలోనే తీవ్ర పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులు, పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు, పార్టీ కోసం త్యాగం చేసిన వారు, సామాజిక సమీకరణాల్లో కీలక పాత్ర పోషించే నేతలు తమ పేర్లను పరిశీలించాలని అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు సమాచారం. సామాజిక వర్గాల సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మిత్రపక్షాలకు ఈ స్థానాలను కేటాయించకుండా రెండింటినీ టీడీపీనే భర్తీ చేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్లు రాజకీయ చర్చ సాగుతోంది. దీంతో పార్టీ అంతర్గతంగా పోటీ మరింత పెరిగింది. ఎవరికీ అవకాశం దక్కుతుందన్న అంశంపై నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం అసెంబ్లీలో టీడీపీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. దీంతో ప్రభుత్వానికి అవసరమైన బిల్లులు సులభంగా ఆమోదం పొందుతున్నాయి. అయితే శాసన మండలిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వానికి ప్రతి అంశంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. కొన్ని కీలక బిల్లులపై మండలిలో తీవ్ర చర్చలు జరగడంతో పాటు ప్రభుత్వానికి ఆశించిన ఫలితాలు రాకపోయిన సందర్భాలు కూడా ఉన్నాయిఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని కీలక బిల్లులు శాసన మండలిలో ఆశించిన విధంగా ఆమోదం పొందలేదు. పార్టీ నేత తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే ప్రతిపాదనతో తీసుకొచ్చిన బిల్లు మండలిలో నిలిచిపోయింది. అలాగే పీపీపీ విధానంలో కొన్ని మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశం కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ పరిణామాలు మండలిలో ప్రభుత్వ వాదనను మరింత బలంగా వినిపించే నాయకుల అవసరాన్ని టీడీపీ ముందుకు తెచ్చాయి. అందుకే సభలో దూకుడుగా వాదించే, ప్రతిపక్ష విమర్శలకు సమర్థంగా సమాధానం చెప్పగల నాయకులను ముందుకు తీసుకురావాలనే ఆలోచనకు పార్టీ ప్రాధాన్యం ఇస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ వ్యూహంలో భాగంగానే శ్రీకాకుళం (కు చెందిన కావలి గ్రీష్మకు అవకాశం కల్పించారు. ఆమె పార్టీ తరఫున చురుకుగా వ్యవహరిస్తున్నప్పటికీ, మండలిలో మరింత దూకుడుగా వాదించే నాయకులు అవసరమనే అభిప్రాయం కొందరిలో వ్యక్తమవుతోంది. అందుకే ఈసారి బలమైన వాక్చాతుర్యం కలిగిన, ప్రతిపక్షంపై సమర్థంగా ఎదురుదాడి చేయగల నేతలను ఎంపిక చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదే సమయంలో సామాజిక సమీకరణాలు, పార్టీకి చేసిన సేవలు, భవిష్యత్ రాజకీయ అవసరాలు వంటి అంశాలను కూడా టీడీపీ నాయకత్వం పరిగణనలోకి తీసుకుంటుందని తెలుస్తోంది. పార్టీకి విధేయతతో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలనే అభిప్రాయం కూడా ఉంది. మొత్తంగా ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ కేవలం నామినేషన్ ప్రక్రియ మాత్రమే కాకుండా, రాబోయే రాజకీయ వ్యూహాలకు కూడా కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. అందుకే తుది ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శాసన మండలిలో ఖాళీ అయిన.. రెండు స్థానాలను భర్తీ చేసే విషయంపై టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు మౌనంగా ఉన్నారు. ఈ రెండు సీట్లు కూడా గవర్నర్ కోటాలో భర్తీ చేసేవే కావడం గమనార్హం. ప్రస్తుతం కూటమి సర్కారుకు గవర్నర్ అనుకూలంగానే ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి పెద్దగా ఎలాంటి ఇబ్బందులు ఉండే అవకాశం లేదు. దీంతో ఎవరిని ఎంపిక చేసినా ఇట్టే వారు మండలిలో కూర్చుంటారు. దీంతో నాయకులు మరిన్ని ఆశలు పెట్టుకున్నారు. గతంలో తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ

ఎంపిక వివాదం అయింది. సుప్రీంకోర్టు వరకు సాగింది. అయితే.. ఇలాంటి వివాదాలు ఏపీలో కనిపించడం లేదు. దీంతో బాబు నిర్ణయమే ఫైనల్ అన్నట్టుగా ఉంది. ఇది నాయకుల్లో మరిన్ని ఆశలు రేకెత్తిస్తోంది. అయితే.. తాజాగా సీనియర్ నాయకులతో సచివాలయంలో చంద్రబాబు భేటీ అయినా.. ఈ విషయంపై ఆయన ఎక్కడా స్పందించలేదు. ఇది మరింతగా నాయకుల్లో టెన్షన్ పెంచుతోంది. ఇటీవల రాజ్యసభ ఎన్నిక ల సమయంలోనూ టీడీపీ కోటాలో ఎంపిక చేసేవారి పేర్లను ఇంతే గోప్యంగా ఉంచారు. ఫలితంగా ఆశలు పెట్టుకున్నవారు.. చివరి వరకు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూశారు. ఎంపిక ప్రక్రియ అయిపోయిన తర్వాత..ఆశలు పెట్టుకున్న అందరూ నిరుత్సాహానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూడా బాబు బాంబు పేలుస్తారా? అనేది చర్చకు దారితీసింది. అలా వద్దని.. సడెన్‌గా పేర్లను వెల్లడిస్తే.. కేడర్‌లో చులకన అవుతున్నామని ఆశావహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు తీసుకునే నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని, అయితే.. ఆ నిర్ణయమేదో సాధ్యమైనంత త్వరగా ప్రకటిస్తే.. కేడర్‌ను సంతృప్తి పరిచేందుకు.. తమ ఫ్యామిలీలను సంతృప్త పరిచేందుకు కూడా అవకాశం ఉంటుందని అంటున్నారు. మొత్తంగా ఈ విషయంపై టీడీపీలో చర్చ సాగుతోంది. కొందరు నాయకులు వస్తుందో రాదో అన్న బెంగతో తరచుగా ఫోన్లు కూడా చేస్తున్నారు. మరి చంద్రబాబు ఎ వరిని కరుణిస్తారో చూడాలి. ఏదేమైనా సడెన్‌గా కాకుండా ముందుగానే ప్రకటించాలని నాయకులు కోరుతున్నారు.

# వడివడిగా హైకోర్టు బెంచ్ ఏర్పాట్లు

రాయలసీమ ప్రాంత ప్రజల దశాబ్దాల నాటి ఆకాంక్ష అయిన కర్నూలులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటన తీవ్ర ఆసక్తికరమైన చర్చకు తెరలేపింది. 90 రోజుల్లో కర్నూలులో హైకోర్టు బెంచ్ అందుబాటులోకి వస్తుందని ఆయన ప్రకటించారు. అయితే, ఒక రాష్ట్రంలో లేదా ప్రాంతంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం అనేది కేవలం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలోని అంశం మాత్రమే కాదు. దీనికి సుదీర్ఘమైన రాజ్యాంగపరమైన, న్యాయపరమైన, పరిపాలనాపరమైన ప్రక్రియలు అవసరమవుతాయి. అందుకే 90 రోజుల గడువు సాధ్యమేనా? అసలు బెంచ్ ఏర్పాటు వెనుక ఉండే చట్టపరమైన క్రమం ఏమిటి? సాధారణంగా ఏదైనా రాష్ట్రంలో హైకోర్టుకు చెందిన ఒక ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేయాలంటే ది స్టేట్ హైకోర్ట్స్ యాక్ట్ లేదా సంబంధిత పునర్వ్యవస్థీకరణ చట్టాల నిబంధనలను అనుసరించాల్సి ఉంటుంది. కర్నూలులో బెంచ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మొదట రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించాలి. అనంతరం, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలోని ఫుల్ కోర్ట్ ముందుకు ఈ ప్రతిపాదన వెళుతుంది. హైకోర్టు ఫుల్ కోర్ట్ ఈ బెంచ్ ఏర్పాటుకు సాంకేతిక, మౌలిక వసతుల సాధ్యాసాధ్యాలను పరిశీలించి పూర్తి స్థాయిలో ఆమోదం తెలపాల్సి ఉంటుంది. హైకోర్టు ఫుల్ కోర్ట్ అంగీకారం తెలిపిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రతిపాదనను కేంద్ర న్యాయ శాఖ కు నివేదిస్తుంది. కేంద్ర ప్రభుత్వం దీనిని భారత ప్రధాన న్యాయమూర్తి , సుప్రీంకోర్టు కొలీజియం పరిశీలనకు పంపుతుంది. సుప్రీంకోర్టు సీజేఐ , కొలీజియం నుండి అనుమతి లభించిన తర్వాత మాత్రమే, కేంద్ర హోంశాఖ భారత రాష్ట్రపతి ఆమోదం కోసం ఫైలును పంపుతుంది. భారత రాజ్యాంగంలోని అధికరణ 214, సంబంధిత నిబంధనల ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చట్టబద్ధంగా రూపుదిద్దుకుంటుందిరాజ్యాంగపరమైన ఈ ప్రక్రియతో పాటు క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన అత్యంత ప్రధానమైనది. బెంచ్ నిర్వహణకు అవసరమైన తాత్కాలిక లేదా శాశ్వత భవనాలు, న్యాయమూర్తులకు నివాస సదుపాయాలు , కోర్టు హాళ్లు, రిజిస్ట్రీ సెక్షన్లు, అడ్వకేట్ రూమ్‌లు, పోలీస్ బందోబస్తు , డిజిటల్ నెట్‌వర్కింగ్ వంటి మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేయాలి. వీటితో పాటు అమరావతిలోని ప్రధాన హైకోర్టు నుండి కర్నూలు బెంచ్‌కు ఏ ఏ జిల్లాల కేసుల అధికార పరిధి బదిలీ చేయాలనే దానిపై న్యాయ పరిపాలనా పరమైన స్పష్టత రావాల్సి ఉంటుందిఇంతటి సుదీర్ఘ ప్రక్రియ ఉన్నప్పటికీ మంత్రి నారా లోకేష్ 90 రోజుల గడువు విధించడం వెనుక కూటమి ప్రభుత్వ వ్యూహాత్మక ఆలోచన ఉందని రాజకీయ, న్యాయ విశ్లేషకులు భావిస్తున్నారు. కర్నూలులో ఇప్పటికే లోకాయుక్త వంటి న్యాయ సంస్థలకు ఉద్దేశించిన భవనాలు

సిద్ధంగా ఉన్నందున, ప్రాథమికంగా తాత్కాలిక భవనంలో బెంచ్ కార్యకలాపాలు ప్రారంభించే వెసులుబాటును ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కేంద్రంతో మంచి సఖ్యతతో ఉన్నందున, రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం త్వరితగతిన పూర్తి చేసి, సుప్రీంకోర్టు, హైకోర్టు సీజేల అనుమతుల ప్రక్రియను ఫాస్ట్ ట్రాక్ చేయాలనేది లోకేష్ వేసిన కచ్చితమైన ముందస్తు ప్రణాళికగా కనిపిస్తోంది. గతంలో బెంచ్ ఏర్పాటు ప్రక్రియలపై న్యాయవాదుల నిరసనలు, వినతులు జాప్యానికి కారణమైన ఆధారాలు ఉన్నాయి. అందువల్ల, 90 రోజుల్లో అన్ని రాజ్యాంగ ఆమోదాలు, రాష్ట్రపతి ఉత్తర్వులు పొందడం సవాలుతో కూడుకున్నదే అయినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం గట్టి పట్టుదలతో పరిపాలనాపరమైన క్లియరెన్సులను వేగవంతం చేస్తే, నిర్ణీత సమయంలో లేదా దానికి సమీప కాలంలో కర్నూలులో హైకోర్టు బెంచ్ కల సాకారమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

## ఫుల్ రేంజ్ లో లోకేష్ పాలిటిక్స్



మంత్రి నారా లోకేష్.. ఫుల్ రేంజ్‌లో తన రాజకీయాలను విస్తరిస్తున్నారు. ఇటీవల కాలంలో పార్టీపై ఆయ న పట్టు పెంచుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు సక్సెస్ అవుతున్నాయి. నియోజకవర్గాలు, జిల్లాలు.. ఇలా ఎక్కడ ఎప్పుడు ఏది అవసరమో గుర్తించి.. దానికి అనుగుణంగా అడుగులు వేస్తున్నారు. ఒకవైపు పాలన చూసుకుంటూ.. మరోవైపు.. పార్టీ పనుల్లోనూ బిజీబిజీగా గడుపుతున్నారు. తాజాగా కర్నూల్లో నిర్వహించిన సమావేశం లోకేష్ దూకుడుకు పక్కా రియాక్షన్ ఇచ్చింది. =పార్టీ కార్యక్రమాలకు ఇటీవల కాలంలో దూరంగా ఉంటూ వచ్చిన వారు కూడా.. తాజాగా లోకేష్ వస్తున్నారని తెలిసిన వెంటనే నాయకులు క్యూకట్టారు. అప్పటి వరకు ఉన్న విభేదాలను కూడా కొందరు నాయకులు దూరం పెట్టి చేతులు కలిపారు. లోకేష్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు భేషజాలకు పోకుండా చేతు లు కలిపారు. ఇది.. పార్టీలో ఐక్యతకు నిదర్శనంగా మారిందని సీనియర్లు చెబుతున్నారు. నిజానికి కొన్నాళ్లుగా కర్నూలు తమ్ముళ్ల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. ాా. నిజానికి టీడీపీలో తరం మారుతున్న సంధికాలంలో నాయకుల పరిస్థితి.. అధిష్టానం ఆలోచనలు వంటివి ప్రత్యేకంగా చర్చకు వస్తున్నాయి. చంద్రబాబుకు లోకేష్‌కు మధ్య వ్యత్యాసం.. దూకుడు వంటివి నాయకుల మధ్య ఆలోచనలను మారుస్తున్నాయి. చంద్రబాబు అయితే.. చెప్పింది వింటారు.. బుజ్జగిస్తారు.. సమయం ఇస్తారు.. అనే భరోసా ఉంటుంది. దీంతో తప్పులు చేసిన నాయకులు కూడా వివరణ, విచారణలతో ఏదో ఒకరకంగా బయట పడుతున్నారు. కానీ, లోకేష్ విషయానికి వస్తే.. ఆయన దగ్గర ఇలాంటి కుదరడం లేదు. దీనికి అనేక ఉదాహరణలు కూడా ఉన్నాయి. మైలవరం నుంచి పెనమలూరు వరకు.. పలు నియోజకవర్గాల్లో చోటు చేసుకున్న వివాదాలను లోకేష్ తనదైన శైలిలో పరిష్కరించారు. ఆయనేమీ సాగదీత ధోరణికి చాన్స్ ఇవ్వరు. ఫటాఫట్.. అన్నట్టు గా నాయకులతో మొహంమీదే మాట్లాడేస్తున్నారు. దీంతో నాయకుల మధ్య ఐక్యత పెంచేందుకు.. పార్టీని లైన్‌లో పెట్టేందుకు ఈ పరిణామాలు దోహదపడుతున్నాయి. ఇదే ఇప్పుడు కర్నూలులో నాయకులు తిరిగి కలుసుకునేందుకు అవకాశం కల్పించిందని అంటున్నారు.

## భువనేశ్వరి ఆగ్రహం...

నారా భువనేశ్వరి గత మూడు రోజుల నుంచి కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. అయితే నారా భువనేశ్వరి ఎప్పుడూ రాజకీయాలు మాట్లాడరు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు దాదాపు నాలుగు సార్లు ఎన్నికయినప్పటికీ నారా భువనేశ్వరి పాలన వ్యవహారాల్లోనూ, రాజకీయాల్లోనూ ఆమె జోక్యం కనపడదు. కేవలం కుటుంబ బాధ్యతలతో పాటు తాను నిర్వహిస్తున్న హెరిటేజ్ వంటి పరిశ్రమలకు సంబంధించిన వ్యవహారాలను మాత్రమే చూస్తున్నారు. నారా భువనేశ్వరి పక్కా బిజినెస్ ఉమెన్. అయితే ఎన్నికల సమయంలో మాత్రం కేవలం కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తారు. అంతే తప్ప ఎటువంటి రాజకీయ వ్యవహారాలను నారా భువనేశ్వరి పట్టించుకోరు... నారా భువనేశ్వరిలో కోపం కనిపించదు. మృదుస్వభావి. అందరినీ నవ్వుతూ పలకరిస్తారు. అమ్మగా ఆమెను ఆప్యాయతను పంచుతారు. అలా చంద్రబాబుతో సమానంగా కుప్పం నియోజకవర్గ ప్రజలకు చేరువయ్యారు. నారా భువనేశ్వరి మాత్రమే కాదు లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి కూడా రాజకీయాలను అస్సలు పట్టించుకోరు. వారు కుటుంబం, వ్యాపారాలకే పరిమితమై హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అలాంటి నారా భువనేశ్వరి కి కోపం వచ్చింది. ఒక్కసారిగా ఆవేదన ఉప్పొంగింది. కుప్పం నియోజకవర్గం పర్యటనలో ద్రౌపది చిత్రపటాన్ని చూసి నారా భువనేశ్వరి భావోద్వేగానికి గురయ్యారు. కుప్పం పర్యటనలో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై నారా భువనేశ్వరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తనను అసెంబ్లీలో అవమానించారని... అసెంబ్లీలో తనను నిండు సభలో అవమానించారని, ఆ సంఘటన మహాభారతంలో ద్రౌపది వస్త్రాపహరణాన్ని తలపించిందని కంటతడి పెట్టుకున్నారు. కౌరవులు సభలో ద్రౌపదిని అవమానించినట్టుగానే, గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం తన చరితను హేళన చేశారని మండిపడ్డారు. తన భర్తకు తానేంటో తెలుసునని, తన భర్త చంద్రబాబుకు బాగా తెలుసునని , ఏ మహిళపై వ్యక్తిగత విమర్శలు చేసే హక్కు ఎవరికీ లేదని నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. రాజకీయాల్లో పోరాటాలు ఎవరిపై చేయాలన్నా చేసుకోవచ్చు కానీ, ఇళ్లలోని స్త్రీలను లాగి అవమానించడం అత్యంత హేయమని ఆవేదన వెలిబుచ్చారు. మగ అహంకారంతో గత ప్రభుత్వంలో వ్యవహరించి తనను హేళన చేయడాన్ని ఆమె గుర్తు చేసుకుని బాధపడ్డారు. ఇది రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది.

## వీర మహిళలకు పెద్ద పీట....

జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. పార్టీ పదవుల్లోనూ, ఇకపై ప్రభుత్వ నియామకాల్లోనూ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత కొన్ని రోజులుగా పార్టీ పదవులపై కసరత్తుచేస్తున్న పవన్ కల్యాణ్ జనసేనలో మహిళలకు ప్రాధాన్యత తక్కువగా ఉందని గుర్తించారు. అలాగని జనసేనలో మహిళనేతలకు కొదవలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక మహిళకు మాత్రమే అవకాశం ఇచ్చారు. నామినేటెడ్ పదవుల్లో కొందరికి కట్టబెట్టినా వారు పెద్దగా హైలెట్ కాలేదు. అందుకే ఈసారి పార్టీ పదవుల్లో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కల్యాణ్ నిర్ణయించినట్లు తెలిసింది. నేతలు ఏదో ఒక వివాదంలో చిక్కుకోవడం పవన్ కల్యాణ్ కు ఇబ్బందిగా మారింది. అదే మహిళలయితే పార్టీ కోసం, తన మాటకు కట్టుబడి నియోజకవర్గంలో పనిచేస్తారని భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినా, ముందుగా పార్టీ పదవుల్లో వారికే అగ్రతాంబూలం ఇవ్వాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. నియోజకవర్గాల ఇన్ ఛార్జుల విషయంలో జరుపుతున్న కసరత్తులో మహిళ పేర్లను ఎక్కువగా పవన్ పరిశీలిస్తున్నారని అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి మహిళ రిజర్వేషన్లు కూడా అమలు కానుండటంతో పాటు మహిళలయితే వివాదాలకు దూరంగా ఉంటారని పవన్ కల్యాణ్ విశ్వసిస్తున్నారు. జనసేనలో వీర మహిళలకు ప్రత్యేక స్థానం ఉంది. దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ వీర మహిళలున్నారు. వారిలో బలమైన సామాజికవర్గం, ఆర్థిక పరిస్థితులను చూసిన తర్వాత పార్టీ పదవులకు ఎంపిక చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. జిల్లా అధ్యక్షులుగా కూడా ఎక్కువ మంది మహిళలకు అవకాశమిస్తే తమకు రాజకీయంగా మైలేజీ దొరకడమే కాకుండా, ఇబ్బందులు కూడా ఉండవని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. అనేక జిల్లాల్లో పార్టీ జిల్లా అధ్యక్షులు నాయకత్వం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయకపోవడంతో ప్రకాశం, నెల్లూరు జిల్లాల పార్టీ కార్యవర్గాన్ని అప్పట్లో రద్దు చేశారు. ఇప్పుడు దాదాపు అన్ని పదవులు రద్దయ్యాయి. అలాగే పార్టీ అధికార ప్రతినిధులుగా మహిళలకే చోట కల్పించాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి

# క్షమించడం కాదు.. విద్యార్థులకు మోదీ క్షమాపణలు చెప్పాలి

ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలోని విద్యార్థులకు మోదీ "క్షమాపణలు" చెప్పాలని, అంతేకానీ వారిని "క్షమించడం" కాదని వ్యాఖ్యానించారు. నీట్ పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దుల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించని ప్రధాని, విద్యార్థులను "క్షమించడం" గురించి మాట్లాడే సాహసం చేస్తున్నారని దుయ్యబట్టారు. తమిళనాడులోని మామల్లపురంలో బాధిత కుటుంబాలతో సమావేశమయ్యారు. అనంతరం ఎక్స్‌లో పోస్ట్‌లో కేంద్రప్రభుత్వంపై, ప్రధాని మోదీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "కోల్పోయిన ప్రతి చిన్నారి ప్రాణం వెనుక, ఎప్పటికీ వీడని వేదనను మోస్తున్న ఒక కుటుంబం ఉంటుంది. అలాగే, విచ్ఛిన్నమైన విద్యా వ్యవస్థపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతాయి. లీక్ అయిన ప్రశ్నపత్రాలు. రద్దయిన పరీక్షలు. సంవత్సరాల తరబడి చేసిన కృషి రాత్రికి రాత్రే నాశనమైంది. విద్యార్థులతో నిజాయతీగా ఉండని వ్యవస్థలో, మన విద్యార్థులను నిజాయతీగా చదవమని చెబుతున్నారు. అయినా, విద్యార్థులను "క్షమించడం" గురించి మాట్లాడేంత ధైర్యం ప్రధానమంత్రికి ఉంది. బిడ్డలను కోల్పోయి దుఃఖిస్తున్న ఒక్క తల్లి, తండ్రిని కూడా మోదీ కలవలేదు. లీక్ అయిన ప్రశ్నపత్రం వల్ల భవిష్యత్తు నాశనమైన ఒక్క విద్యార్థితో కూడా ఆయన కూర్చోని మాట్లాడలేదు."



మరోవైపు, తన సందేశంలో యువ నిరసనకారులు ఉపయోగించిన భాషపైనే మోదీ దృష్టి సారించారని, కానీ నిరసనకారుల పట్ల ప్రభుత్వం, పోలీసుల వ్యవహారశైలిని ప్రస్తావించడంలో విఫలమయ్యారని వామపక్ష విద్యార్థి సంఘం ఐసా పేర్కొంది. తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న నిరసనకారులపై లాఠీలు, పెల్లెట్లు, బుల్లెట్లు ప్రయోగించడం, అలాగే అసమ్మతివాదులపై ఆన్‌లైన్ ట్రోలింగ్, డాక్సింగ్, బెదిరింపులే "అసలైన సాంస్కృతిక షాక్" అని అది ఆరోపించింది.

ఇదిలా ఉండగా, సామాజిక మాధ్యమాల వేదికగా ప్రధాని మోదీ శుక్రవారం మరో వీడియో పోస్ట్ చేశారు. అందులో ఇటీవల దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఏం జరిగిందో భారత్‌తోపాటు ప్రపంచ దేశాలన్నీ చూశాయని, కొంతమంది ఆకతాయి యువత దుర్భాషలాడటం, అసభ్యకరమైన పదాలు వాడటం, తనను, తన దివంగతురాలైన మాతృమూర్తిని కూడా దూషించారని పేర్కొన్నారు. అయితే, యవ్వనంలో ఇటువంటి తప్పులు సహజమని, దారి తప్పినవారిని సరైన మార్గంలో నడిపించడం మన కర్తవ్యమని మోదీ తెలిపారు. తనపై దుర్భాషలాడిన వాళ్లను శిక్షించడం, కోర్టు చుట్టు తిప్పడం వంటివాటితో పరిస్థితిలో మార్పు రాదని, అలా చేసిన వారిని క్షమిస్తున్నట్లు ఒక సందేశాన్ని పోస్టు చేశారు. తప్పుల నుంచి నేర్చుకుని ముందుకెళ్లాలని, దేశాభివృద్ధిలో కలిసి రావాలని యువతకు సూచించారు.

కాగా, దిల్లీ విద్యార్థుల నిరసన కార్యక్రమంలో మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో కేసు నమోదైన బాలికకు సంబంధించిన క్షమాపణ వీడియో ఒకటి వైరల్‌గా అయ్యింది. తన వ్యాఖ్యలపై తీవ్ర పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ దేశ ప్రజలకు క్షమాపణ కోరింది. చేతులు జోడించి కనిపించిన ఆమె, నిరసన కార్యక్రమంలో కొందరి ప్రభావానికి లోనై ప్రధానిపై తీవ్ర వ్యాఖ్యలు చేశానని పేర్కొంది. నిరసన సమయంలో కొంతమంది చెప్పిన మాటలకు ప్రభావితమై ప్రధానమంత్రి గురించి చాలా తప్పుగా మాట్లాడానని తెలిపింది. తాను చేసిన పని క్షమించరానిదని, తన వల్ల పెద్ద తప్పు జరిగిందని ఆవేదన వ్యక్తం చేసింది. అయితే, అదే తన జీవితంలో మొదటి, చివరి తప్పు అని ఆమె స్పష్టం చేసింది. అలాగే, దేశ ప్రజలందరికీ చేతులు జోడించి క్షమాపణ కోరుతున్నానని, తాను చేసిన పనికి చాలా సిగ్గుగా ఉందని,ఆ బాలిక వీడియోలో విజ్ఞప్తి చేసింది.

# కారణాలు చెప్పకుండా జడ్జిలను నియమిస్తే ఎలా?

న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో అత్యంత పారదర్శకత తప్పనిసరి అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ అభిప్రాయపడ్డారు. కొలీజియం చేసే సిఫారసులకు తగిన కారణాలు వెల్లడించకపోవడం వల్ల అర్హత కలిగిన జడ్జిల సేవలకు తగిన గుర్తింపు లభించకపోవడమే కాకుండా అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇంకా రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా వ్యవహరించే శక్తులు కూడా న్యాయవ్యవస్థలోకి ప్రవేశించే అవకాశం ఏర్పడుతుందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. లీగల్ థింక్ టాంక్ 'విధి'కి చెందిన జీూాణ× ఇనిషియేటివ్ రూపొందించిన ఒక రిపోర్ట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ భుయాన్ అక్కడ జరిగిన ఒక చర్చలో కొలీజియం శైలిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల మూడు కొలీజియం తీర్మానాల్లో న్యాయమూర్తుల పదోన్నతులు, నియామకాలకు సంబంధించి కారణాల్ని వెల్లడించలేదని అన్నారు.

"గడిచిన 3 కొలీజియాల తీర్మానాలను నేను నిశితంగా గమనించా. అందులో నియామకాలకు సంబంధించి ఎలాంటి కారణాలూ వెల్లడించలేదు. ఇది పారదర్శకత సూత్రం నుంచి వెనక్కి తగ్గడం కాదా? కొలీజియం తీర్మానాలు ఇప్పుడు చూస్తుంటే ఒకే మూస పద్ధతిలో, కాపీ-పేస్ట్ చేసినట్లుగా కనిపిస్తున్నాయి."



**రాజ్యాంగ విరుద్ధ వ్యాఖ్యలు చేసే వారికే చోటు!**

కారణాలు చెప్పకుండా రహస్యంగా నియామకాలు చేపట్టడం వల్ల అనర్హులు లేదా వివాదాస్పద వ్యాఖ్యలు చేసే వ్యక్తులు న్యాయమూర్తులుగా ఎంపికయ్యే ప్రమాదం ఉందని జస్టిస్ భుయాన్ హెచ్చరించారు. గతంలో ఒక హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఒక వర్గం ప్రజల్ని ఉద్దేశించి 'చీమలు' అన్నారని, మరొకరు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఉదంతాల్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు.

**'ఎవరిని ఎందుకు సిఫార్సు చేస్తున్నామో తెలియాలి'**

కారణాలు దాచడం ద్వారా కొలీజియం అద్భుతంగా పనిచేసే నిజాయతీ గల జడ్జిలకు ద్రోహం చేయడమే కాకుండా, న్యాయ వ్యవస్థలోకి అనుచిత వ్యక్తులు వచ్చేందుకు స్థానం కల్పిస్తోంది. అటువంటి వారు రేపటి రోజున వ్యవస్థలోకి వచ్చి ఒక వర్గం ప్రజల్ని చీమలు అని సంబోధిస్తూ రాజ్యాంగ విలువలకు పూర్తి విరుద్ధమైన వ్యాఖ్యలు చేసే అవకాశం ఉంది' అని జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ఉదహరించారు. న్యాయవ్యవస్థలోకి అలాంటి వ్యక్తులు రాకుండా అడ్డుకోవాలంటే, ఎవరిని ఎందుకు ఎంపిక చేస్తున్నామో, ఎందుకు తిరస్కరిస్తున్నామో తెలిపేలా సరైన చర్చలు జరగాలని, కారణాల్ని కూడా బహిరంగంగా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కనీసం సిఫార్సులకు కారణాలైనా వెల్లడించేవారని, ఇప్పుడు ఆ సంప్రదాయం అసలు కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. ఇక్కడ జస్టిస్ ఉజ్జల్ భుయాన్ నేరుగా ఎవరి పేరునూ ప్రస్తావించలేదు. అయితే 2024లో విశ్వ హిందూ పరిషత్ కార్యక్రమంలో పాల్గొన్న అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి చేసిన వివాదాస్పద వ్యాఖ్యల్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించినట్లు భావిస్తున్నారు. అప్పుడు ఆ జడ్జి 'మన సంస్కృతిలో చిన్న చిన్న జంతువులకు కూడా హాని చేయకూడదని, చీమలను కూడా చంపకూడదని నేర్పుతారు. ఇది మనలో బలంగా నాటుకుపోయింది. కానీ మీ సంస్కృతిలో చిన్నప్పటి నుంచే జంతువుల వధను చూస్తారు. మీలో సహనం, కరుణ ఎలా ఆశించగలం' అంటూ వ్యాఖ్యానించగా, దీనిపై అప్పట్లో ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

**వివాదాలకు దారితీస్తున్న వ్యాఖ్యలు**

మరోవైపు ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) జస్టిస్ సూర్యకాంత్ కూడా ఒక సందర్భంలో కొందరిని 'కాక్రోచ్ (బొద్దింకలు)' అని వర్ణించడం వివాదాస్పదమైంది. దానికి నిరసనగా సోషల్ మీడియాలో 'కాక్రోచ్ జనతా పార్టీ' పేరుతో చీజుజు (నీట్ పరీక్ష) పేపర్ లీక్ అంశంపై పెద్ద ఎత్తున విద్యార్థుల నిరసన ఉద్యమం కూడా చెలరేగింది. ఈ క్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా కూడా చేశారు. అయితే కొలీజియం వ్యవస్థలపై వచ్చే విమర్శలపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ గతంలో స్పందిస్తూ స్పష్టత ఇచ్చారు. సుప్రీం కోర్టుకు లేదా హైకోర్టులకు న్యాయమూర్తుల్ని సిఫార్సు చేసే సమయంలో వారి పనితీరు, న్యాయమూర్తిగా అందించిన సుదీర్ఘ సేవలు, గతంలో వారు నిర్వహించిన బాధ్యతల్ని, వృత్తిపరమైన అనుభవం వంటి అనేక అంశాల్ని పరిశీలించిన తర్వాతే కొలీజియం తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన వివరించారు.

# ఇథనాల్ కలపకపోతే పెట్రోల్ ధర
# లీటరుకు రూ.125 అయ్యేది!

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ దేశంలో పెట్రోల్ ధరలు అదుపులో ఉండేందుకు ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (జుదీూ) కార్యక్రమమే ప్రధాన కారణమని కేంద్రం స్పష్టం చేసింది. ఇథనాల్ మిశ్రమం అమలు చేయకపోయి ఉంటే దేశ రాజధాని దిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు ఏకంగా రూ. 125 కు చేరేదని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ పేర్కొంది. మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, భారత క్రూడ్ బాస్కెట్ ధర బ్యారెల్‌కు 135 డాలర్ల వరకు పెరిగిన సమయంలో కూడా దిల్లీలో వినియోగదారులు లీటర్ పెట్రోల్‌కు రూ. 94.77 మాత్రమే చెల్లించారు.

**ప్రజలకు లీటరుకు రూ. 30 వరకు ఆదా!**

ప్రతి లీటర్ పెట్రోల్‌లో 20 శాతం వరకు దేశీయంగా ఉత్పత్తి చేసిన ఇథనాల్‌ను కాస్త తక్కువ ధరలకు, ముందస్తుగా నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేయడం వల్ల అంతర్జాతీయ చమురు ధరల పెరుగుదల ప్రభావం తగ్గిందని పెట్రోలియం శాఖ వివరించింది. దీంతో ఆ సంక్షోభ సమయంలో కూడా వినియోగదారులకు లీటరుపైనే దాదాపుగా రూ. 30 వరకు ఆదా అయినట్లు తెలిపింది. ఇథనాల్ బ్లెండింగ్ లక్ష్యం రోజూ చౌకైన ఇంధనం అందించడం కాదని, ప్రపంచ చమురు మార్కెట్లో ఏర్పడే తీవ్రమైన ధరల ఒడుదొడుకుల నుంచి భారత వినియోగదారుల్ని రక్షించడం, దేశ ఇంధన భద్రతను మరింత బలోపేతం చేసేందుకు దోహదం చేయడమే ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేసింది.

ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం వల్ల ఇప్పటివరకు సుమారు రూ. 1.97 లక్షల కోట్లకుపైగా విదేశీ మారకద్రవ్యం ఆదా




అయిందని కేంద్రం గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇంకా 316 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ముడి చమురు దిగుమతులకు ప్రత్యామ్నాయం లభించింది. ఇదే సమయంలో 950 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గినట్లు తెలిసింది.

**పన్ను చెల్లింపుదారుల డబ్బు కాదు- ఇదో ఎనర్జీ ఇన్సూరెన్స్!**

మరోవైపు ఇథనాల్ బ్లెండింగ్ పథకం టాక్స్ పేయర్ల సబ్సిడీలపై నడుస్తుందనే విమర్శల్ని కూడా కేంద్ర ప్రభుత్వం ఖండించింది. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బుతో నడిచే సబ్సిడీ కాదని, దేశ ఇంధన భద్రతకు రక్షణ కవచంలా పనిచేసే వ్యూహాత్మక కార్యక్రమం అని, ఎనర్జీ ఇన్సూరెన్స్ వంటిదని వెల్లడించింది. 'ఇది పన్నుల డబ్బుతో నడిచే సబ్సిడీ కానే కాదు. భారత ఇంధన భద్రతకు ఒక రక్షణ బీమా (ఎనర్జీ ఇన్సూరెన్స్) వంటిది. అంతర్జాతీయంగా తీవ్ర చమురు సంక్షోభం వచ్చినప్పుడు ఈ విధానం దేశాన్ని ఎలా కాపాడిందో ఇప్పటికే నిరూపితమైంది' అని తెలిపింది.

**తగ్గనున్న చమురు దిగుమతులు**

అంతేకాకుండా ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు రైతులు, డిస్టిలరీలకు రూ. 1.66 లక్షల కోట్లకుపైగా చెల్లింపులు (డైరెక్ట్ పేమెంట్స్) జరిగాయని కేంద్రం వెల్లడించింది. దీంతో వ్యవసాయ ఉత్పత్తులకు స్థిరమైన మార్కెట్ ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇంకా ప్రస్తుతం సుమారు 88 శాతంగా ఉన్న దేశ చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించడంలో ఇథనాల్ బ్లెండింగ్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. అలాగే ప్రపంచ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా పెరిగినా దేశీయంగా ఇంధన ధరల్ని నియంత్రించేందుకు ఈ కార్యక్రమం కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపింది.

ఇటీవల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు చమురు విషయంలో దిగుమతులపైనే అధికంగా ఆధారపడే భారత్ వంటి పలు దేశాల్ని ఎలాంటి ఇబ్బందులకు గురిచేశాయో తెలిసిందే. ఇరాన్- అమెరికా యుద్ధం సమయంలో 2 నెలల కిందట ఒక దశలో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 126 డాలర్ల వరకు పెరిగింది. అప్పుడు దేశీయంగా కూడా చమురు సంస్థలు చాలా కాలం తర్వాత పెట్రోల్, డీజిల్ ధరల్ని 2-3 దఫాల్లో లీటరుపై రూ. 7 వరకు పెంచేశాయి. తర్వాత ఇంటర్నేషనల్ మార్కెట్లో ముడి చమురు ధర తగ్గి ప్రస్తుతం 88 డాలర్లకు దిగొచ్చినా దేశీయంగా రిటైల్ ధరల్ని మళ్లీ తగ్గించలేదు. దిల్లీలో ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ. 102.12 గా ఉండగా, డీజిల్ ధర రూ. 95.20 గా ఉంది. హైదరాబాద్ మార్కెట్లో పెట్రోల్, డీజిల్ రేట్లు లీటరుపై వరుసగా రూ. 115.73, రూ. 103.82 గా ఉన్నాయి.

## భూమిపై కురుస్తున్న అంతరిక్ష చెత్త..

అంతరిక్ష రంగంలో ప్రయోగాలు వేగవంతం అవుతున్న కొద్దీ, భూమికి కొత్త ముప్పు పొంచి ఉంది. ప్రతి వారం సుమారు ఒక మెట్రిక్ టన్ను (1000 కిలోలు) బరువున్న అంతరిక్ష శకలాల వర్షం భూమిపై కురుస్తోందని తాజా నివేదికలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పెరిగిపోతున్న రాకెట్ ప్రయోగాలు, వేల సంఖ్యలో కక్ష్యలో పరిభ్రమిస్తున్న ఉపగ్రహాల కారణంగా ఈ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. పోలెండ్ అంతరిక్ష సంస్థకు చెందిన నిపుణుడు మారియస్ స్లోనినా వెల్లడించిన వివరాల ప్రకారం, దాదాపు ప్రతిరోజూ అంతరిక్షం నుంచి ఏదో ఒక వస్తువు భూ వాతావరణంలోకి ప్రవేశిస్తోంది. ఇలా వారానికి సగటున ఒక టన్ను శకలాల చొప్పున భూమిని చేరుతున్నాయి. అమెరికా స్పేస్ ఫోర్స్ గణాంకాలు ఈ పెరుగుదలను స్పష్టంగా చూపుతున్నాయి. దశాబ్దం క్రితం ఏడాదికి సుమారు 110 వస్తువుల పునఃప్రవేశంపై హెచ్చరికలు జారీ చేస్తే, 2025 నాటికి ఆ సంఖ్య 820కి పెరిగింది. గత ఏడాది ప్రపంచవ్యాప్తంగా 300కి పైగా రాకెట్ ప్రయోగాలు జరగడమే ఇందుకు నిదర్శనం. సాధారణంగా అంతరిక్ష శిథిలాల్లో అధిక భాగం భూ వాతావరణంలోకి ప్రవేశించగానే ఘర్షణకు గురై మండిపోతాయి. మిగిలినవి సముద్రాల్లో పడిపోతాయి. అయితే, కొన్నిసార్లు పెద్ద పరిమాణంలో ఉండే భాగాలు పూర్తిగా కాలిపోకుండా భూమిపై పడుతున్నాయి. ఇటీవల ఇలాంటి ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి. కెన్యాలోని ముకుకు గ్రామంలో ఒక వ్యవసాయ క్షేత్రంలో 16 ఏళ్ల క్రితం ప్రయోగించిన రాకెట్‌కు చెందిన భారీ లోహపు రింగ్ ఒకటి కూలిపోయింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి విడివడిన ఒక శిథిలం అమెరికాలోని ఫ్లోరిడాలో ఒక ఇంటిపై పడింది. పోలెండ్‌లో స్పేస్‌ఎక్స్ రాకెట్‌కు చెందిన భాగాలు, స్పెయిన్‌లోని కానరీ దీవుల్లో చైనాకు చెందిన పాత ఉపగ్రహ శకలాలు, ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్‌లోనూ ఇలాంటి ఘటనలు నమోదయ్యాయి. అంతరిక్ష శిథిలాల వల్ల ఒక వ్యక్తి గాయపడే అవకాశం, పిడుగు పడే సంభావ్యత కంటే చాలా తక్కువ అని నిపుణులు చెబుతున్నప్పటికీ, ఈ ప్రమాదం క్రమంగా పెరుగుతోందని హెచ్చరిస్తున్నారు. 2035 నాటికి కేవలం స్పేస్‌ఎక్స్ ఉపగ్రహాల శిథిలాల వల్ల ప్రతి రెండేళ్లకు ఒకరు గాయపడటం లేదా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధ్యయనం అంచనా వేసింది. ఈ ముప్పును నియంత్రించడానికి స్పష్టమైన అంతర్జాతీయ నిబంధనలు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో రూపొందించిన ఐక్యరాజ్యసమితి ఒప్పందాలు నేటి పరిస్థితులకు సరిపోవడం లేదు. 2007లో జారీ చేసిన మార్గదర్శకాలకు చట్టబద్ధత లేదు. అనియంత్రిత శిథిలాలు ఎక్కడ పడతాయో కచ్చితంగా అంచనా వేయడం కూడా చాలా కష్టం. కేవలం ఒక్క నిమిషం అంచనా తప్పినా, శిథిలాలు పడే ప్రదేశం దాదాపు 300 మైళ్ల వరకు మారే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో, శిథిలాలు పూర్తిగా కాలిపోయేలా వస్తువులను రూపొందించాలని నిపుణులు సూచిస్తున్నా, దానిని తప్పనిసరి చేసే చట్టాలు లేవు. సాంకేతికత వేగంగా ముందుకు వెళ్తున్నా, దానివల్ల తలెత్తే పర్యవసానాలను ఎదుర్కోవడానికి అవసరమైన నియంత్రణ వ్యవస్థలు వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

## నీట్ యూజీ 2026:
## ఆగస్టు 4 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం

నీట్ యూజీ-2026 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) శనివారం



ప్రకటించింది. దీని ప్రకారం, ఆల్ ఇండియా కోటా సీట్ల భర్తీకి ఆగస్టు 4 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల విద్యా సంవత్సరం (అకడమిక్ సెషన్) సెప్టెంబర్ 8 నుంచి మొదలవుతుందని స్పష్టం చేసింది. తొలి రౌండ్‌లో ఆల్ ఇండియా కోటా, డీమ్డ్, సెంట్రల్ యూనివర్సిటీల కౌన్సెలింగ్ ఆగస్టు 4 నుంచి 17 వరకు జరుగుతుంది. ఈ రౌండ్‌లో సీట్లు పొందిన అభ్యర్థులు ఆగస్టు 22వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. ఆగస్టు 23న వెరిఫికేషన్ ప్రక్రియ ఉంటుంది. ఇక రాష్ట్రాల కోటా మొదటి రౌండ్ కౌన్సెలింగ్ ఆగస్టు 13 నుంచి 22 వరకు నిర్వహిస్తారు. రెండో రౌండ్ కౌన్సిలింగ్ విషయానికి వస్తే, ఆల్ ఇండియా కోటా ప్రక్రియ ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 2 వరకు, రాష్ట్రాల కోటా కౌన్సెలింగ్ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు కొనసాగుతుంది. నిర్దేశిత షెడ్యూల్‌ను సకాలంలో పూర్తి చేసేలా శని, ఆదివారాలు మరియు ఇతర సెలవు దినాల్లోనూ పనిచేయాలని అన్ని మెడికల్ కాలేజీలను ఎన్టీఏ ఆదేశించింది. తదుపరి రౌండ్లు, స్ట్రే వేకెన్సీలతో కలిపి అక్టోబర్ 10 నాటికి ప్రవేశాల ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మే 3న జరిగిన పరీక్షను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత ప్రభుత్వం 47 మంది ఎన్టీఏ అధికారులను విధుల నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు చేపట్టింది. అనంతరం నిర్వహించిన రీ-టెస్ట్ ఫలితాలను జులై 16న ప్రకటించారు. ఈ క్రమంలోనే తాజాగా కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది.

## మధ్యవర్తిత్వం భారత నాగరికతలోనే ఉంది

వివాదాలను పరస్పర అంగీకారంతో, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం భారతీయ నాగరికతలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. జైపూర్‌లో నిర్వహిస్తున్న కామన్వెల్త్ మధ్యవర్తిత్వ సదస్సు రెండో రోజైన శనివారం ఆయన ప్రసంగించారు. 2023లో మధ్యవర్తిత్వ చట్టం అమల్లోకి



రాకముందు నుంచే మన సంస్కృతిలో ఈ విధానం ప్రాచుర్యంలో ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో శాసన, న్యాయవ్యవస్థలు ఈ పద్ధతిని మరింత బలోపేతం చేశాయని తెలిపారు. ఈ సందర్భంగా ఒక నారింజ పండు కోసం వివాదానికి దిగిన ఇద్దరు సోదరీమణుల కథను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. ఒకరికి పండు గుజ్జు, మరొకరికి తొక్క అవసరమైనప్పటికీ, ఆ విషయం స్పష్టంగా మాట్లాడుకోకపోవడంతో వారు పండును చెరిసగం పంచుకున్నారని, ముందే తమ అవసరాల గురించి చర్చించుకుని ఉంటే ఇద్దరికీ పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూరేదని వివరించారు. మన ప్రాచీన గ్రంథాలైన వేదాలు, రామాయణం, మహాభారతాల్లోనూ మధ్యవర్తిత్వానికి సంబంధించిన అనేక అంశాలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. కౌటిల్యుడి అర్థశాస్త్రంలో పేర్కొన్న సామ, దాన, భేద, దండోపాయం అనే నాలుగు పాలనా పద్ధతుల్లో మొదటిదైన 'సామ' నుంచే ఆధునిక మధ్యవర్తిత్వం ఉద్భవించిందని విశ్లేషించారు. భారతీయ సంప్రదాయంలో వివాద పరిష్కారానికి తొలుత కుటుంబం (కుల), తర్వాత వర్గం (శ్రేణి), ఆపై సభ (పుగ) వద్దకు వెళ్లేవారని, ఇవన్నీ విఫలమైనప్పుడే రాజును ఆశ్రయించేవారని తెలిపారు. అంటే ఏ సమస్యకైనా మొదటి అడుగు ఎప్పుడూ సంప్రదింపులేనని ఆయన వివరించారు. ఇరుపక్షాల మధ్య స్నేహపూర్వక పరిష్కారం కుదర్చడమే తన న్యాయవాద వృత్తిలో అత్యంత సంతృప్తినిచ్చిన అనుభవమని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. మధ్యవర్తిత్వం అనేది చట్టబద్ధం కావడానికి ముందే భారతీయుల రక్తంలో ప్రవహిస్తోందని, అది మన సంస్కృతిలో విడదీయరాని భాగమని జస్టిస్ సూర్యకాంత్ తన ప్రసంగంలో వివరించారు.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
ప్రశ్నించడం అందరి హక్కు...
PEN SATTA Telugu Daily
ఆదివారం 2 ఆగస్టు 2026

# మేధ మీరితే ముప్పే!

కృత్రిమ మేధ (ఏఐ) రోజురోజుకూ కొత్త శిఖరాలు అధిరోహిస్తోంది. కానీ ఆ శక్తి పెరిగే కొద్దీ, దానిపై అదుపు ఉంచడం ఎంత కష్టతరమవుతుందో చూపే సంఘటనలు ఇటీవల వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. ఒకప్పుడు కల్పిత సినిమా కథలు, నవలలకే పరిమితమైన "ఏఐ తన నియంత్రణ నుంచి తప్పించుకుంది" అనే వాక్యాలు... ఇప్పుడు వాస్తవ ప్రపంచంలో టెక్ దిగ్గజాల అధికారిక నివేదికల్లో కనిపిస్తున్నాయి. ఆంత్రోపిక్, ఓపెన్ ఏఐ వంటి అగ్రగామి సంస్థలే స్వయంగా తమ నమూనాలు నియంత్రిత పరీక్షా వాతావరణాన్ని (సాండ్ బాక్స్) దాటి బయటకు వచ్చిన ఉదంతాలను బహిర్గతం చేయడం గమనార్హం. కంప్యూటర్ వ్యవస్థల్లో లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దడంలో సాయపడాల్సిన ఏఐ, కొన్ని సందర్భాల్లో అదే నైపుణ్యాన్ని తన నియంత్రణ దాటేందుకు వాడుకుంటోంది. డీప్‌ఫేక్‌లు, అధునాతన సైబర్ మోసాలు నిత్యకృత్యంగా మారిన ఈ కాలంలో, లోపాలను గుర్తించి సొమ్ము చేసుకునే ప్రక్రియను ఏఐ మరింత వేగవంతం చేస్తోంది. ఈ ధోరణిపై నిరసనగా అగ్రశ్రేణి సంస్థల్లో పలువురు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు తమ ఉద్యోగాలను వదిలేయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఏఐ సామర్థ్యాలు అనూహ్యంగా విస్తరిస్తున్న ఈ తరుణంలో, భద్రతా ఏర్పాట్లు అదే వేగంతో బలపడుతున్నాయా? అన్నది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన అత్యంత ప్రాధాన్యతాంశం.

ఇటీవల వెలుగులోకి వచ్చిన రెండు ప్రధాన ఉదంతాలు ఈ ఆందోళనలకు మరింత బలం చేకూర్చాయి. మొదటిది -ఓపెన్‌ఏఐకి సంబంధించింది. తన జీపీటీ-5.6 సోల్ నమూనాతో పాటు, ఇంకా విడుదల కాని మరింత శక్తిమంతమైన ఒక ప్రీ-రిలీజ్ నమూనాను సైబర్ భద్రతా సామర్థ్యాల పరీక్ష కోసం రూపొందించిన 'ఎక్స్‌ప్లాయిట్‌జిమ్' అనే మదింపు వ్యవస్థలో సంస్థ ఉంచింది. గరిష్ఠ సైబర్ సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఉద్దేశపూర్వకంగా వాటి భద్రతా నిరాకరణ నియమాలను సడలించారు. అయితే, లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఆ నమూనాలు నియంత్రిత వాతావరణం వెలుపల ఉన్న ఒక ప్యాకేజీ (ప్రాక్సీ) వ్యవస్థలో గతంలో ఎవరికీ తెలియని జీరో-డే లోపాన్ని కనిపెట్టాయి. దాన్ని ఆధారంగా చేసుకుని ఇంటర్నెట్ ప్రాప్యత సాధించి, దొంగిలించిన లాగిన్ వివరాలతో హగ్గింగ్ ఫేస్ అనే ప్రముఖ ఏఐ డిజిటల్ లైబ్రరీ సంస్థ ఉత్పత్తి వ్యవస్థల్లోకి చొరబడ్డాయి. అక్కడ నిక్షిప్తమైన అంతర్గత డేటాను, పరీక్ష సమాధానాలను చేజిక్కించుకున్నాయి. జులై 16న ఈ చొరబాటును హగ్గింగ్ ఫేస్ భద్రతా బృందం స్వతంత్రంగా గుర్తించి అడ్డుకోగా, ఐదు రోజుల తర్వాత అది తమ నమూనాల పనేనని ఓపెన్‌ఏఐ నిర్ధారించి బహిరంగంగా ప్రకటించింది.

రెండోది -ఆంత్రోపిక్‌కు చెందింది. ఆ సంస్థ అభివృద్ధి చేసిన అత్యంత శక్తిమంతమైన 'క్లాడ్ మిథోస్ ప్రివ్యూ' నమూనాతో జరిపిన ఒక రెడ్-టీమింగ్ పరీక్షలోనూ ఇలాంటి పరిణామమే చోటుచేసుకుంది. సాండ్‌బాక్స్ నుంచి తప్పించుకుని, పరిశోధకుడిని సంప్రదించమని ఇచ్చిన నిర్దేశానికి అనుగుణంగా ఆ నమూనా ఒక సంక్లిష్టమైన బహుళ దశల మార్గాన్ని రూపొందించి ఇంటర్నెట్‌లోకి ప్రవేశించింది. తాను తప్పించుకున్నానంటూ, తన ఆనవాళ్లను చెరిపేసినట్టు పేర్కొంటూ ఏకంగా పరిశోధకుడికి ఈమెయిల్ కూడా పంపింది. ఆ పరిశోధకుడు అప్పుడు సంస్థ బయట పార్కులో భోజనం చేస్తున్నారని కూడా వెల్లడైంది. అంతేకాకుండా, ఎలాంటి అదనపు సూచన లేకుండానే బహిరంగ వేదికల్లో స్వతంత్రంగా పోస్టులు కూడా పెట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆంత్రోపిక్ ఆ నమూనాను సాధారణ ప్రజలకు అందుబాటులోకి తేకుండా, ఎంపిక చేసిన కొద్ది భాగస్వాముల సంస్థలకు మాత్రమే 'ప్రాజెక్ట్ గ్లాస్‌వింగ్' పేరుతో పరిమిత ప్రాప్యత కల్పించింది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యాంశం ఏమిటంటే, ఈ రెండు ఉదంతాలూ నమూనాలు స్వతంత్రంగా, హఠాత్తుగా తిరుగుబాటు చేసినవి కావు. పరిశోధకులే ఉద్దేశపూర్వకంగా భద్రతా కట్టుదిట్టాలను సడలించి పరీక్షించిన సందర్భాల్లో ఇవి బయటపడ్డాయి. అయినప్పటికీ, లక్ష్యసాధన కోసం నమూనాలు అనూహ్యస్థాయిలో స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలవని, నియంత్రణ మార్గాలను చాకచక్యంగా అధిగమించగలవని ఈ ఉదంతాలు స్పష్టంగా రుజువు చేశాయి.

ఏఐ నమూనాలకు మనుషుల్లా స్వతంత్ర కోరికలు, స్వీయ చైతన్యం ఉండవన్నది నిపుణుల మాట. కానీ నిర్దేశించిన లక్ష్యాన్ని ఎలాగైనా చేరుకోవాలన్న ప్రోగ్రామింగ్ నియమమే, కొన్నిసార్లు నిబంధనలను అతిక్రమించే మార్గాన్ని ఎంచుకునేలా వాటిని నడిపిస్తుంది. ఆ మార్గాన్ని సమర్థంగా మూసివేయగలిగితేనే ఈ ఇబ్బంది తలెత్తదు. టెక్స్ట్ జనరేటర్ల స్థాయినుంచి ఇప్పుడు ఏఐ వ్యవస్థలు వెబ్ బ్రౌజర్‌లు, కోడ్ ఎగ్జిక్యూటర్‌లు, టెర్మినల్ యాక్సెస్‌వంటి సాధనాలతో అనుసంధానమైన 'ఏజెంటిక్' రూపంలోకి మారుతున్నాయి. మానవ ప్రమేయం లేకుండానే విస్తృత అంశాలపై ప్రణాళికలు రచించి, అమలు చేసే సామర్థ్యం వీటికి అబ్బుతోంది. ఇది సాంకేతిక పురోగతిలో గొప్ప ముందడుగే అయినా, భద్రతాపరంగా అంతే పెద్ద సవాలుగా మారుతోంది. ఏజెంటిక్ ఏఐ వ్యవస్థలు వేలాది టూల్ కాల్స్‌ను స్వతంత్రంగా నిర్వహించగలిగే స్థాయికి చేరుకుంటున్న తరుణంలో, ఒక్క చిన్న లోపం కూడా భారీ నష్టానికి దారితీసే ప్రమాదముంది. సంక్లిష్టమైన లేదా గందరగోళంతో కూడిన డేటాతో ఒక నమూనాకు శిక్షణ ఇస్తే, అది కొన్నిసార్లు దారితప్పి, తనకిచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయడానికే అధిక ప్రాధాన్యమిచ్చి, పాటించాల్సిన నిబంధనలకు నీళ్లు వదిలేస్తుంది. హగ్గింగ్ ఫేస్ సీఈఓ క్లెమ్ డిలాంగ్యూ పేర్కొన్నట్టు.. ఏఐ భద్రత అనేది ఏ ఒక్క సంస్థ రహస్యంగా పరిష్కరించగలిగే అంశం కాదు; పరిశ్రమ మొత్తం కలిసి పారదర్శకంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తాజా పరిణామాల నేపథ్యంలో టెక్ కంపెనీలు, ప్రభుత్వాలు మేల్కొనాలి. లేకుంటే ఆర్థిక, భద్రత, ముఖ్యమైన డేటా వ్యవస్థలకు పెను ఇక్కట్లు తప్పవు. ఏఐ సామర్థ్యాల్లో వేగంగా చోటుచేసుకుంటున్న వృద్ధికి అనుగుణంగానే ఆ నమూనాల భద్రత కూడా పెరగాలి. అధునాతన ఏఐ నమూనాల విషయంలో అమెరికా, చైనావంటి ప్రధాన దేశాలు చర్చించి ఉమ్మడి పరిష్కార మార్గాలను రూపొందించుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. టెక్నాలజీ శరవేగంగా దూసుకుపోతున్న ఈ దశలో, దాన్ని సురక్షితంగా నియంత్రించే వ్యవస్థలను నిర్మించడంపైనే మానవాళి భవిష్యత్తు ఆధారపడి ఉందన్నది కాదనలేని వాస్తవం!

## సంపాదకీయం

---

## పనికొచ్చే పలుకు



# సంపద సృష్టి.. కొరకురాని కళ!

"డబ్బు సంపాదించడం అనేది పెద్ద కళ. అన్ని కళల్లోకీ గొప్పది. అది తెలియని ప్రతివాడు తన చేతకానితనాన్ని సమర్థించుకోవడానికి ఏదోక వాదన చేస్తుంటాడు. తనకి అందుబాటులో లేని దాని గురించి తక్కువగా మాట్లాడి ఆత్మవంచన చేసుకోవడం మనిషి అలవాటు. లేకపోతే బ్రతకలేడు"

ఛాలెంజ్ సినిమాలో రచయిత యండమూరి వీరేంద్రనాథ్ రాసిన అద్భుతమైన సంభాషణ ఇది. దీనికి హీరో చెప్పిన సమాధానమే సినిమా. నిజానికి -డబ్బు సంపాదించడం ఒక కళ అయితే, దాన్ని నిలుపుకోవడం, వృద్ధి చేసుకోవడం అంతకుమించిన కళ. ప్రతి మనిషి జీవితంలో ఆర్థిక భద్రత అనేది కేవలం అవసరం మాత్రమే కాదు, మనశ్శాంతికి పునాది కూడా. కానీ ఆ భద్రతను చేరుకునే దారులు మాత్రం ఒక్కొక్కరికి ఒక్కోలా ఉంటాయి. ఇది గుర్తించడమే నిజమైన ఆర్థిక పరిపక్వతకు తొలి మెట్టు. ఉద్యోగస్తుడికి నెలనెలా వచ్చే స్థిర ఆదాయం భరోసానిస్తుంది. కానీ అదే భరోసా కొన్నిసార్లు రిస్క్ తీసుకునే ధైర్యాన్ని తగ్గించేస్తుంది. వ్యాపారవేత్తలు దీనికి పూర్తి భిన్నం. వారు అనిశ్చితిని ఆహ్వానిస్తారు, ఒడిదుడుకులను భరిస్తారు, కానీ దీర్ఘకాలంలో అపారమైన సంపదను సృష్టించే అవకాశం వారికే ఎక్కువ. షేర్లు, బాండ్లలో పెట్టుబడులు పెట్టేవారు ఓపిక అనే ఆయుధాన్ని నమ్ముకుంటారు. మార్కెట్ ఎగుడుదిగుళ్లను తట్టుకుని, కాలంతో పాటు సంపదను పెంచుకుంటారు. రియల్ ఎస్టేట్ ఎంచుకున్నవారు స్థిరత్వాన్ని, దీర్ఘకాలిక విలువను నమ్ముతారు. ఇవన్నీ వేర్వేరు తాత్విక దృక్పథాలు. ఇందులో -ఏదీ తప్పు కాదు, ఏదీ సంపూర్ణం కాదు! ఇక్కడే అసలైన జీవనశైలి పాఠం దాగుంది. చాలామంది తమ పొరుగువారిని చూసి, స్నేహితులను చూసి వారి బాటలోనే నడవాలని ప్రయత్నిస్తారు. అది ప్రమాదకరం. ఒకరికి పనిచేసిన వ్యూహం మరొకరికి విపత్తుగా మారొచ్చు. రుణం తీసుకుని వ్యాపారం విస్తరించిన వ్యక్తికి ఆ రిస్క్ భరించే మనస్తత్వం, ఆదాయ ప్రవాహం ఉండాలి. అప్పు లేకుండా నెమ్మదిగా సంపాదించేవారికి సహనం, క్రమశిక్షణ ప్రధాన బలం. మీ ఆర్థిక వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోకుండా, కేవలం ఇతరులను అనుకరించడం వల్ల ఒత్తిడి, అసంతృప్తి తప్ప ఫలితం ఉండదు.

జీవనశైలిని మార్చుకోవాలంటే మొదట ఆత్మపరిశీలన అవసరం. నా రిస్క్ సామర్థ్యం ఎంత? నా లక్ష్యాలు స్వల్పకాలికమా, దీర్ఘకాలికమా? నేను నిద్రలేమితో బాధపడకుండా ఎంత అనిశ్చితిని తట్టుకోగలను? ఈ ప్రశ్నలకు నిజాయితీగా సమాధానం చెప్పుకున్నప్పుడే సరైన మార్గం స్పష్టమవుతుంది. అప్పుడు సంపాదన కేవలం డబ్బు కూడబెట్టుకోవడం కాదు, అది మీ విలువలకు, వ్యక్తిత్వానికి అనుగుణమైన జీవన విధానంగా మారుతుంది.


ఇంగ్లీష్‌లో ప్రముఖ ఆర్థిక వేత్త వారెన్ బఫెట్ చెప్పిన మాట ఒకటి ఈ సందర్భంగా గుర్తుకొస్తుంది. *Do not save what is left after spending, but spend what is left after saving.* అంటే ఖర్చు తర్వాత మిగిలింది పొదుపు చేయడం కాదు, ముందుగా పొదుపు చేసి, మిగిలింది ఖర్చు పెట్టాలన్నది సారాంశం. ఏ మార్గాన్ని ఎంచుకున్నా, ఈ మౌలిక సూత్రం అందరికీ వర్తిస్తుంది. చివరిగా చెప్పాలంటే, సంపద సృష్టి ఒక పోటీ కాదు, అదొక ప్రయాణం. ఈ ప్రయాణంలో వేగంకంటే దిశ ముఖ్యం. మీ మార్గం మీదే అయినప్పుడు, ఆ ప్రయాణం ఒత్తిడి కాకుండా ఒక కళగా మారుతుంది. నిజమైన సంపద అంటే కేవలం బ్యాంకు బ్యాలెన్స్ కాదు, మనశ్శాంతితో కూడిన జీవితం.

-ప్రవని

---

# "శాంతి" సంద్రవ్యూహం

బంగాళాఖాతం ప్రాంతంలో ప్రకృతి విపత్తులు, సైబర్ ముప్పులు, అక్రమ మత్స్య వేట వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు ఉమ్మడి యంత్రాంగం లోపించిన నేపథ్యంలో, భారత్ కొత్త వ్యూహాత్మక చట్రాన్ని తెరపైకి తెచ్చింది. యూఎన్‌ఎస్‌సీ 2028-29 అభ్యర్థిత్వ ప్రకటనతో పాటే, విదేశాంగ మంత్రి జైశంకర్ 'శాంతి' (సెక్యూరింగ్ హోలిస్టిక్ అడ్వాన్స్‌మెంట్ త్రూ నార్మ్స్, ట్రస్ట్ అండ్ ఇంటిగ్రిటీ) పేరుతో నూతన సముద్ర భద్రతా విధానాన్ని ఆవిష్కరించారు. సాగర్, మహాసాగర్ విధానాల పునాదిపై రూపొందిన ఇది, నియమాలు-నమ్మకం-సమగ్రతను కేంద్రంగా చేసుకుని ప్రాంతీయ సహకారానికి కొత్త వ్యాకరణాన్ని అందిస్తుంది. బిమ్‌స్టెక్ దేశాలు ఇప్పటికే ఉమ్మడి సూత్రాలను ఆమోదించి, నవంబర్‌లో తొలి సంయుక్త సముద్ర విన్యాసానికి సిద్ధమవుతున్నాయి. టన్నేజ్‌కు బదులు నమ్మకమే ఆధిక్యతకు కొలమానంగా మార్చే ఈ 'శాంతి' చొరవ, భారత్‌ను ప్రాధాన్య భద్రతా భాగస్వామిగా నిలబెట్టనుంది.




ప్రపంచంలోనే అత్యంత విపత్తు-పీడిత ప్రాంతాల్లో ఒకటైన బంగాళాఖాతం ప్రాంతానికి, ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ఒక సమన్వయ యంత్రాంగం ఇప్పటికీ కొరవడింది. వాతావరణ మార్పులవల్ల వచ్చే విపత్తులు, అక్రమ మత్స్య వేట, సైబర్ దుర్బలత్వాలు, సరఫరా వ్యవస్థల అంతరాయాలు వంటి సంప్రదాయేతర ముప్పులను ఎదుర్కోవాలంటే, కేవలం ద్వైపాక్షిక సాయం లేదా నౌకాదళ శక్తి సరిపోవు -ప్రాంతీయ సహకారం తప్పనిసరి. సామర్థ్యం పెరుగుతున్నా, ఉమ్మడి నియమావళి కొరవడటమే ఈ లోటుకు మూలకారణం, ఇది బలమైన సముద్ర భద్రతా వ్యవస్థ అవసరాన్ని మరింత స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్‌ఎస్‌సీ) 2028-29 కాలానికి భారత్ తన అభ్యర్థిత్వాన్ని ప్రకటిస్తూ, జులై 14న విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ 'శాంతి' (సెక్యూరింగ్ హోలిస్టిక్ అడ్వాన్స్‌మెంట్ త్రూ నార్మ్స్, ట్రస్ట్ అండ్ ఇంటిగ్రిటీ) పేరుతో కొత్త వ్యూహాత్మక చట్రాన్ని ఆవిష్కరించారు. గతంలో ప్రకటించిన 'సాగర్' (సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ద రీజియన్), 'మహాసాగర్' (మ్యూచువల్ అండ్ హోలిస్టిక్ అడ్వాన్స్‌మెంట్ ఫర్ సెక్యూరిటీ అండ్ గ్రోత్ అక్రాస్ రీజియన్స్) విధానాల పునాదిపై నిర్మితమైన ఈ 'శాంతి', పరస్పరం పంచుకునే సముద్ర ప్రాంతాలకు ఒక నియమావళి చట్రాన్ని అందిస్తుంది. విస్తృత ఇండో-పసిఫిక్ ప్రాంతంలో దీన్ని అమలు చేయడానికి ముందు, బంగాళాఖాతమే దీనికి ఆదర్శవంతమైన ప్రయోగశాలగా మారనుంది.

ఇటీవలి కాలంలో బంగాళాఖాతం భారత వ్యూహాత్మక ఆలోచనలో అంచు నుంచి కేంద్ర బిందువుగా మారింది. ఇండో-పసిఫిక్ అనే పదం దౌత్యపరమైన పదకోశంలోకి రాకముందే, ఈ సముద్ర ప్రాంతం వాణిజ్యం, సంస్కృతి, మతం, ఆలోచనల మార్పిడి ద్వారా దక్షిణ, ఆగ్నేయాసియాలను చారిత్రకంగా అనుసంధానించింది. నేడు ఇది భారత్ యాక్ట్ ఈస్ట్ విధానాన్ని ఆసియాన్ దేశాలతో ముడిపెడుతూ, వ్యూహాత్మకంగా కీలకమైన మలక్కా జలసంధికి ప్రాప్యతనిస్తూ, తూర్పు హిందూ మహాసముద్రాన్ని ప్రధాన ప్రపంచ వాణిజ్య, ఇంధన మార్గాలతో అనుసంధానిస్తోంది. మలక్కా జలసంధిపై చైనా అధిక ఆధారపడటాన్ని 'మలక్కా సంకటం'గా అభివర్ణిస్తారు. ఇదే ఆ దేశం రేవులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా ప్రాంతీయ ఉనికిని విస్తరించేలా చేస్తూ, భౌగోళిక-రాజకీయ పోటీని తీవ్రతరం చేస్తోంది. ఆర్థిక అనుసంధానం, సముద్ర పాలన, వ్యూహాత్మక పోటీ ఈ ప్రాంతంలో కలగలిసిపోతున్న వేళ, టన్నేజ్‌కు బదులు నియమాలు, నమ్మకం, సమగ్రతనే మన్నికైన ఆధిక్యతకు కొలమానంగా 'శాంతి' ముందుకు తెస్తోంది. 2015లో ప్రకటించిన 'సాగర్' అభివృద్ధిలో సమానత్వం అనే దార్శనికతను అందిస్తే, 2025లో ప్రకటించిన 'మహాసాగర్' విస్తృత ఇండో-పసిఫిక్, గ్లోబల్ సౌత్‌లో భద్రత పరస్పర సంబంధాన్ని గుర్తిస్తూ ఆ దార్శనికత పరిధిని విస్తరించింది. ఇప్పుడు 'శాంతి' సహకారంలో నియమాలు, నమ్మకం, సమగ్రత అనే వ్యాకరణాన్ని అందిస్తూ, ఆ దార్శనికతను ఆచరణాత్మక చర్యగా మార్చే సాధనంగా నిలుస్తోంది. ఇది పోటీనుంచి డిమాండ్-ఆధారిత సహకారానికి, ప్రభావం నుంచి నిర్దేశించని సంస్థాగత నిర్మాణానికి, తాత్కాలిక సంక్షోభ నిర్వహణ నుంచి దీర్ఘకాలిక సహన సామర్థ్యానికి మళ్లింపును సూచిస్తుంది. బంగాళాఖాతం ఒకే పరస్పర అనుసంధాన వ్యవస్థ కావడంతో, తుఫానులు, చేపల నిల్వలు, నౌకా మార్గాలు, కాలుష్యం జాతీయ సరిహద్దులను దాటిపోవడం సహజం. ఇక్కడి తీర దేశాలన్నీ దాదాపు ఒకే రకమైన సవాళ్లను -విపత్తు నిర్వహణ, తీర కోత, మత్స్య సంపద నిర్వహణ, రేవుల సహన సామర్థ్యం, సముద్రగర్భ కేబుళ్ల రక్షణ, వాతావరణ అనుకూలత వంటివి - ఎదుర్కొంటున్నాయి. ఘర్షణలు, బలహీన ఆర్థిక వ్యవస్థలతో నిండిన పశ్చిమ హిందూ మహాసముద్రంతో పోలిస్తే, బంగాళాఖాతం భౌగోళిక స్వరూపమే సహకారానికి అనుకూలమైనది. అయినప్పటికీ, ఈ ప్రాంతం సంస్థల కొరత వల్ల కాకుండా, ఉన్న యంత్రాంగాలు చెల్లాచెదురుగా ఉండటం వల్లే ఇబ్బంది పడుతోంది. ఈ లోటును పూడ్చేందుకు సముద్ర భద్రత, విపత్తు స్పందన, నీలి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ సహన సామర్థ్యంలో సహకారాన్ని బలోపేతం చేసే సూత్రాలను 'శాంతి' అందిస్తోంది.

ఈ చట్రం ఆచరణలోకి రావడానికి బంగాళాఖాతమే భారత్‌కు అత్యంత అనువైన ఉప-ప్రాంతం. దీనికి తార్కాణంగా, జులై 2026లో న్యూఢిల్లీలో జరిగిన బిమ్‌స్టెక్ జాతీయ భద్రతా సలహాదారుల సమావేశంలో, సముద్ర చట్ట అమలు, మానవతా సహాయం-విపత్తు సహాయం (హెచ్‌ఏడీఆర్)పై సభ్యదేశాలు ఉమ్మడి సూత్రాలను ఆమోదించాయి. అలాగే, నవంబర్ 2026లో బంగాళాఖాతంలో తమ మొట్టమొదటి సంయుక్త సముద్ర భద్రతా విన్యాసాన్ని నిర్వహించేందుకు బిమ్‌స్టెక్ అంగీకరించగా, వైట్ షిప్పింగ్ సమాచార పంపిణీ ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి. ఇవన్నీ 'శాంతి' ప్రోత్సహించే నియమ-నిర్మాణం, నమ్మక-ఆధారిత సహకారానికి నిదర్శనాలు. ఇక ఈ యూఎన్‌ఎస్‌సీ అభ్యర్థిత్వ ప్రచారం సందర్భంగా, గ్లోబల్ సౌత్‌కు బలమైన గొంతుక ఇవ్వడం, బహుళపాక్షిక వ్యవస్థను మరింత ప్రజాస్వామికంగా మార్చడం, శాంతి పరిరక్షణలో ఆధునిక సాంకేతికతను వినియోగించడం, కృత్రిమ మేధకు మానవ-కేంద్రిత దృక్పథం అందించడం, స్వేచ్ఛాయుత నియమ-ఆధారిత సముద్ర వ్యవస్థను కాపాడటం, ఉగ్రవాద నిరోధంలో సహకారం పెంచడంవంటి ఆరు ప్రాధాన్యతలను జైశంకర్ ప్రస్తావించారు. దాదాపు 3 లక్షల మంది శాంతిభద్రతా బలగాలను యాభైకి పైగా ఐరాస మిషన్లకు పంపిన చరిత్ర భారత్‌కు ఉండటం, ఈ అభ్యర్థిత్వానికి మరింత విశ్వసనీయతను చేకూరుస్తోంది. మొత్తంగా చూస్తే, 'శాంతి' కేవలం భారత సముద్ర పదకోశంలో మరో సంక్షిప్త నామం మాత్రమే కాదు -భద్రత భావననే పునర్నిర్వచించే ప్రయత్నం. నిరోధం నుంచి సహన సామర్థ్యానికి, పోటీ నుంచి భాగస్వామ్య బాధ్యతకు, సంక్షోభ నిర్వహణ నుంచి ఉమ్మడి సముద్ర వనరుల పాలనకు మళ్లే ఈ నూతన దృక్పథం, రాబోయే కాలంలో భారత్‌ను ప్రాధాన్య భద్రతా భాగస్వామిగా, ప్రథమ స్పందనదారుగా నిలబెట్టే అవకాశం లేకపోలేదు. ■

---



పేదరికం - మీ నేపథ్యాన్ని వివరించే వాస్తవమే తప్ప.. మీ అసమర్థతకు కవచం కాదు. సాకులు వెతికేవాడు సౌకర్యాన్ని కోరుకుంటాడు. సాధించేవాడు బాధ్యతను స్వీకరిస్తాడు. గతం మిమ్మల్ని నెట్టిన స్థానంలో ఆగిపోవడం ఓటమి కాదు, ఎంపిక మాత్రమే! మీ జీవితం మీ చేతుల్లో లేదని చెప్పుకోవడం అత్యంత సులభమైన పలాయనం. నిజమేమిటంటే, గమ్యం మాత్రమే మీ పట్టుదలను నిర్ణయిస్తుంది. నిందలు వేసే ప్రతి క్షణం, ఎదిగే అవకాశాన్ని కోల్పోతున్నట్టే. -ఎదుగుదల ఎవడో వచ్చి ఇవ్వడు, ఎవడికివాడు సాధించాలి.

-మహాదేవ

---

## వింతల్లో వింతలు

# షాపింగ్‌లో చేపల వేట!



మాస్కోలోని గగారిన్స్కీ షాపింగ్ మాల్ ప్రపంచంలోనే తొలి ఇండోర్ ఫిషింగ్ పాండ్‌ను ఏర్పాటు చేయనుంది. 10x3 మీటర్ల కృత్రిమ చెరువులో కార్ప్, క్యాట్‌ఫిష్, పెర్చ్ వంటి పలు రకాల చేపలను వదిలి, ఒకేసారి 16 మంది వేటగాళ్లకు అవకాశం కల్పిస్తారు. అవసరమైన రాడ్లు, ఎరను మాల్ యాజమాన్యమే అందిస్తుంది. చెరువులో అమర్చిన కెమెరాల ద్వారా నీటి అడుగున జరిగే వేట పెద్ద స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. పక్షుల కిలకిలారావాలు, కప్పల బెకబెకలతో ప్రశాంత వాతావరణాన్ని సృష్టించి, దీన్ని ఒక "ప్రకృతి దీవి"గా తీర్చిదిద్దాలని నిర్వాహకుల యోచన. పట్టిన చేపలను తిరిగి నీటిలో వదిలేయాల్సిందే గానీ, బదులుగా పాయింట్లు లభించి వాటిని మాల్‌లో షాపింగ్‌కు వాడుకోవచ్చు. అయితే, రోజంతా చేపలను గాయపరచడం క్రూరత్వమేనని జంతు హక్కుల కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# ఆగస్టు 4న శ్రీలంకకు టీమిండియా..
# ప్రాక్టీస్ మ్యాచ్ షెడ్యూల్ కుదింపు!

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో కీలకమైన పర్యనటకు సిద్ధమవుతోంది టీమిండియా. రెండు టెస్టుల సిరీస్ కోసం భారత జట్టు ఆగస్టు 4వ తేదీన శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. తొలి టెస్టుకు ముందు శుభ్‌మన్ గిల్ సేన నాలుగు రోజులు ప్రాక్టీస్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే.. అనుకోని కారణాల వల్ల షెడ్యూల్ మారింది. నాలుగు రోజుల కాస్త మూడు రోజులకు మారింది. ఇందుకు కారణం ఏంటనేది మాత్రం తెలియాల్సి ఉంది. శ్రీలంక పర్యటనకు భారత స్క్వాడ్ ప్రకటన సమయంలోనే నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఉంటుందని బీసీసీఐ తెలిపింది. అయితే.. ఇప్పుడు షెడ్యూల్‌లో మార్పులు చేశామని, ప్రాక్టీస్ మ్యాచ్ మూడు రోజులకే పరిమితం కానుందని సమాచారం. షెడ్యూల్ ఎందుకు మారింది? అనేది మాత్రం తెలియడం లేదు. శుభ్‌మన్ గిల్, కోచ్ గౌతం గంభీర్ బృందం ఆగస్టు 4న శ్రీలంకకు వెళ్లనుంది. మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ అనంతరం తొలి టెస్టుకోసం భారత జట్టు గాలే చేరుకోనుంది. ఆగస్టు 15 వ తేదీన గాలే స్టేడియంలో మొదటి టెస్టు.. ఆపై ఆగస్టు 23న కొలంబోలో రెండో టెస్టులో ఇరుజట్లు తలపడనున్నాయి. ప్రస్తుతం ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో 5వ స్థానంలో ఉన్న గిల్ సేన.. ఈ రెండు మ్యాచుల్లో గెలిచినా టాప్-2లోకి వచ్చే అవకాశాలు తక్కువే. ఇంగ్లండ్ పర్యటనలో గాయపడిన ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ పరీక్షలో పాసవ్వడం భారత పేస్ బలాన్ని






పెంచనుంది. అయితే.. గాయం నుంచి కోలుకుంటున్న సాయి సుదర్శన్ ఈ టెస్టు సిరీస్‌కు అందుబాటులో ఉంటాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. భారత టెస్టు స్క్వాడ్ : శుభ్‌మన్ గిల్(కెప్టెన్), కేఎల్ రాహుల్(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవ్‌దత్ పడిక్కల్, సరాన్ష్ జైన్.

## పారా షాట్‌పుట్‌లో సోనమ్‌కు స్వర్ణం..
## రజతంతో మురిసిన శుభమ్..!

కామన్వెల్త్ క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల వేటలో దూసుకెళ్తున్నారు. పారా షాట్‌పుట్‌లో సోనమ్ రానా శుభమ్ జుయల్ లు తొలి రెండు స్థానాల్లో నిలిచి పసిడి, రజత పతకాలు సాధించారు. శనివారం జరిగిన పురుషుల ఎఫ్ 57 ఫైనల్లో సోనమ్ ఇనుపగుండును ఏకంగా 13.40 మీటర్ల దూరం విసిరి స్వర్ణం గెలుపొందాడు. అతడిని అనుసరించిన శుభమ్ 13.28 మీటర్లతో సిల్వర్ మెడల్ సొంతం చేసుకున్నాడు. గ్లాస్గో ఆతిథ్యమిస్తున్న కామన్వెల్త్ క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల పంట పండిస్తున్నారు. పదోరోజును బాక్సర్లు ప్రీతి పవార్ జాస్మినెలు స్వర్ణం ప్రారంభించగా.. ట్రిపుల్ జంప్‌లో ప్రవీణ్ చిత్రవేల్ సెల్వ ప్రభు తిరుమరన్ లు రజతం, కాంస్యం సాధించారు. డెకథ్లాన్‌లో దేశానికి మొట్ట మొదటి పతకం అందించాడు




తేజస్విన్ శంకర్ బాక్సర్ జై డిక్సన్ 55 కిలోల విభాగంలో రజతంతో సరిపెట్టుకున్నాడు. వీరి స్ఫూర్తితో పారా అథ్లెట్లు సైతం పతకాలు కొల్లగొట్టారు. హోరాహోరీగా సాగిన పారా షాట్‌పుట్ ఫైనల్లో అదరగొట్టిన సోనమ్ రానా, శుభమ్ జుయల్‌లు స్వర్ణ, రజత పతకాలను ఒడిసిపట్టారు. సోనమ్ 13.40 మీటర్లు, శుభమ్ 13.28 మీటర్ల దూరం ఇనుపగుండును విసిరి ప్రథమ, ద్వితీయా స్థానాల్లో నిలిచారు. వీరి కంటే ముందే.. పారా షాట్‌పుట్ మహిళల విభాగంలో 40 ఏళ్ల షర్మిలా ధన్కర్ దేశానికి మొట్టమొదటి పసిడి అందించిన విషయం తెలిసిందే. కామన్వెల్త్ పారా షాట్‌పుట్‌లో.. 20 ఏళ్లుగా పతకం కోసం నిరీక్షిస్తున్న భారత అథ్లెట్ల కలను సాకారం చేసింది షర్మిల.

## స్పోర్ట్స్

## ట్రిపుల్ జంపులో డబుల్ బొనాంజా..
## డెకాథ్లాన్‌లో తొలి పతకం..!




కామన్వెల్త్ క్రీడల్లో భారత అథ్లెట్లు అదరగొట్టారు. ట్రిపుల్ జంప్ క్వాలిఫయింగ్‌లో మెరిసిన ప్రవీణ్ చిత్రవేల్ సెల్వ ప్రభు తిరుమరన్‌లు ఫైనల్లోనూ సత్తా చాటి పతకాలు సాధించారు. శనివారం జరిగిన ఫైనల్లో ప్రవీణ్ 16.58 మీటర్లు, సెల్వ 16.52 మీటర్ల దూరం దూకి వరసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. డెకథ్లాన్‌లో దేశానికి మొట్ట మొదటి పతకం అందించాడు తేజస్విన్ శంకర్ పోడియం మీద ఈ ముగ్గురూ సగర్వంగా పతకాలు స్వీకరించి మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో భారత క్రీడాకారులు పదో రోజు కూడా పతకాల వేట కొనసాగించారు. బాక్సర్లు ప్రీతి పవర్, జాస్మినె లంబోరియాలు స్వర్ణాలు అందించగా.. ట్రిపుల్ జంప్‌లో ప్రవీణ్ చిత్రవేల్ రజతం, సెల్వ ప్రభు కాంస్యంతో మెరిశారు. ఉత్కంఠగా సాగిన ఫైనల్లో ప్రవీణ్ ప్రవీణ్ 16.58 మీటర్లు, సెల్వ 16.52 మీటర్ల దూరంతో వరసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. మొదట 16.05 మీటర్లు దూకిన ప్రవీణ్.. నాలుగో ప్రయత్నంలో 16.58 మీటర్ల మార్క్ అందుకున్నాడు. సెల్వ సైతం 15.87 మీటర్ల నుంచి.. నాలుగో ప్రయత్నంలో 16.52 మీటర్ల దూరంతో కాంస్యం గెలిచాడు.

### 7,976 పాయింట్లు

ఇక పది క్రీడల డెకాథ్లాన్ పోటీల్లో తేజస్విన్ శంకర్ దేశానికి మొట్టమొదటి పతకం అందించాడు. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, 400 మీటర్లు, జావెలిన్ త్రో, పోల్ వాల్ట్, 1500 మీటర్ల పరుగులో సత్తా చాటిన తేజస్విన్ 7,976 పాయింట్లు సాధించి, కాంస్యంతో యావత్ దేశం గర్వపడేలా చేశాడు. గాయం బాధించినా సరే దేశం కోసం పతకం గెలవాలనే కసితో పోటీపడిన తేజస్వీపై ప్రశంసలు కురుస్తున్నాయి.



ప్రణిత సుభాష్ గ్లామరస్ బ్లాక్ గౌనులో అబ్బురపరుస్తుంది

# 'రామాయణం' తర్వాత మరో మైథాలజీ.. సాయి పల్లవి కొత్త ప్రాజెక్ట్ ఫిక్స్!

సినిమా ఇండస్ట్రీలో సింప్లిసిటీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ఏకైక నటి సాయి పల్లవి. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో సౌత్ నుంచి నార్త్ వరకు అగ్ర హీరోయిన్‌గా దూసుకుపోతోంది. త్వరలో 'రామాయణం'లో సీతగా కనిపించనున్న ఈ సహజ నటి, మరో మైథాలజీ సినిమాకు కూడా ఓకే చెప్పినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది. వివరాలు చూద్దాం..

**ప్రత్యేకమైన పాత్రలతో సరికొత్త ట్రెండ్:**

ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లకు తమ వర్సటాలిటీని నిరూపించుకునే అవకాశాలు తక్కువగా వస్తుంటాయి. కానీ సాయి పల్లవి మాత్రం కథల ఎంపికలో సరికొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ఇక మీడియం రేంజ్ హీరోల నుంచి పాన్ ఇండియా సినిమాల వరకు, నటనకు స్కోప్ ఉన్న పాత్రలనే ఎంచుకుంటూ ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఇప్పుడు సౌత్ నుంచి నార్త్ వరకు బిజీ హీరోయిన్‌గా మారింది.

**వెండితెర సీతమ్మగా అలరించేందుకు సిద్ధం:**

ప్రస్తుతం ఆడియన్స్ అందరూ ఈ దీపావళికి థియేటర్లలోకి రాబోతున్న 'రామాయణం' సినిమా కోసం తీవ్ర ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇందులో సీతమ్మ పాత్రలో సాయి పల్లవి కనిపించబోతోంది. ఈ బాలీవుడ్ విజువల్ వండర్‌లో ఆమె పర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతోందో అని దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు చాలా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

**'తండేల్' తర్వాత మరో తెలుగు ప్రాజెక్ట్:**

తెలుగులో 'తండేల్' సినిమా తర్వాత సాయి పల్లవి కొత్తగా ఏ ప్రాజెక్ట్‌కూ సంతకం చేయలేదు. దీంతో ఆమె తదుపరి తెలుగు సినిమా ఏదోనని ఫ్యాన్స్‌లో ఆసక్తి పెరిగింది. అయితే తాజాగా దర్శకుడు కిషోర్ తిరుమల ఆమెకు ఒక పవర్‌ఫుల్ కథ చెప్పినట్లు తెలుస్తోంది. ఇక 'అమ్మోరు' తరహా కథాంశంతో సాగే ఒక మైథాలాజికల్ కథకు సాయి పల్లవి వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది.

**క్యూలో ఉన్న సౌత్ ప్రాజెక్టులు:**

ఒకవైపు మణిరత్నం దర్శకత్వంలో విజయ్ సేతుపతికి జోడీగా ఒక సినిమా, అలాగే ధనుష్‌తో 'ఓమ్' అనే తమిళ చిత్రంలో నటిస్తూ సాయి పల్లవి బిజీగా ఉంది. ఇక ఈ కమిట్‌మెంట్స్ పూర్తి కాగానే కిషోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కే ఈ భారీ మైథాలజీ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి.

'రామాయణం' తర్వాత సాయి పల్లవి కెరీర్‌లో రాబోతున్న వరుసగా రెండో మైథాలాజికల్ ఫిల్మ్ ఇది కావడం విశేషం. దేవుళ్ల కథ నేపథ్యం, భారీ బడ్జెట్‌తో తెరకెక్కే ఇలాంటి చిత్రాలలో సాయి పల్లవి తనదైన నటనతో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందో చూడాలి. ఈ వార్త నిజమైతే సాయి పల్లవి ఫ్యాన్స్‌కు పండుగే అని చెప్పాలి.





రితికా నాయక్ సొగసైన గ్రీన్ ఎన్‌సెంబుల్‌లో మెరిసింది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com